


www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శుక్రవారం 5 ఏప్రిల్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 14 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## కవిత బెయిల్ పిటిషన్ విచారణ పూర్తి



## ఆల్వాల్, లాల్ బజార్‌లో బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌లో పాల్గొన్న ఈటల రాజేందర్



మల్కాజ్‌గిరిలో రోడ్‌షోలో పాల్గొన్న ప్రధాని మోదీ ఒక్కటే చెప్పారు. దేశంలో లోక్‌సభలో 400 సీట్లు గెలవడం ఖాయం అందులో మల్కాజ్‌గిరి తప్పకుండా ఉంటుందని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల క్యాండిడేట్స్ గత ఐదేళ్లుగా ఇప్పటి వరకూ ఈ ప్రదేశాలకు రాలేదు. ఈ విషయం మీకందరకూ తెలుసు. ఇక్కడ ఏ అభివృద్ధి కార్యక్రమాలు జరిగినా అవన్నీ కేంద్రప్రభుత్వం చేసినవే. ప్రధాని మోదీ పేదల కష్టాలు స్వయంగా అనుభవించారు. మనదేశం చంద్రున్ని తాకుతోంది, కానీ దేశ మహిళలకు కనీసం టాయిలెట్లు

వివరాలు 2లో..

## ప్రజాస్వామ్య పరిరక్షణ

# కాంగ్రెస్‌కే సాధ్యం

- బిఆర్ఎస్ ప్రతిపక్షంగా కూడా పనికిరాదు
- గత పాపాలకు బాధ్యత లేదన్నట్లుగా బిఆర్ఎస్ వైఖరి
- వ్యక్తిగత, రాజకీయ అవసరాలకు ట్యాపింగ్ దుర్వినియోగం
- బిఆర్ఎస్ చేసిన తప్పులను కాంగ్రెస్ చేయదు
- తెలంగాణలో 12 నుంచి 14 సీట్లు గెలవబోతున్నాం
- తుక్కుగూడ నుంచే కాంగ్రెస్ సమరశంఖం పూరిస్తాం
- డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి



దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు ఏకైక దిక్కు కాంగ్రెస్ మాత్రమేనని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. అవాస్తవాలు మాట్లాడే బీఆర్ఎస్ ప్రతిపక్షంగా కూడా పనికిరాదని ఎద్దేవా చేశారు. 10 ఏళ్లు పాలించిన బీఆర్ఎస్ నాయకులు గత పాపాలకు బాధ్యత లేదంటే ఎలా అని నిలదీశారు. దేశ భద్రతకు వాడాల్సిన కమ్యూనికేషన్ వ్యవస్థను కేసీఆర్, కేటీఆర్ వ్యక్తిగత అవసరాలకు వినియోగించారని ధ్వజమెత్తారు. తుక్కుగూడలోని ' జన గర్జన' సభ ఏర్పాట్లను గురువారం నాడు పరిశీలించారు.

## ఫోన్ ట్యాపింగ్‌లో కెసిఆర్ కుటుంబాన్ని విచారించాలి

బిఆర్ఎస్ గుర్తింపును ఇసి వెంటనే రద్దు చేయాలి

పౌరుల హక్కులకు భంగం కలిగించిన వారిని కఠినంగా శిక్షించాలి

ఈ వ్యవహారంలో ఉన్నతస్థాయి దర్యాప్తు సాగాలి

గవర్నర్‌ను కలిసి దర్యాప్తు కోసం విన్నవిస్తాం

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి



## మాదిగలకు సీట్ల కేటాయింపులో

# మొండిచేయి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై మాదిగ కులానికి చెందిన మేధావులు, విద్యార్థులు మండిపడుతున్నారు. అటు అసెంబ్లీ, ఇటు పార్లమెంట్ సీట్ల కేటాయింపులో మాదిగలను రేవంత్ రెడ్డి మోసం చేశారని ఆగ్రహం వెలిబుచ్చుతున్నారు. 75 శాతం జనాభా ఉన్న మాదిగలకు రేవంత్ మొండి చేయి చూపుతున్నారని, కాంగ్రెస్ పార్టీ భవిష్యత్‌లో మాదిగల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరిస్తున్నారు. తెలంగాణ లోక్‌సభ ఎన్నికల్లో అధిక శాతం ఉన్న మాదిగలకు ఒక్క ఎంపీ సీటు కూడా కేటాయించకపోవడంతో.. మాదిగ స్టూడెంట్స్ ఫెడరేషన్ మండిపడింది. కాంగ్రెస్ పార్టీ వైఖరికి నిరసనగా.. ఉస్మానియా యూనివర్సిటీలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను ఎంఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి, మల్లికార్జున్ ఖర్గేకు వ్యతిరేకంగా విద్యార్థి నాయకులు నినాదాలు చేశారు.

## కాంగ్రెస్, బిఆర్ఎస్ డైవర్షన్ పాలిటిక్స్

కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ విమర్శ



## ఆర్గానిక్ ప్రమాద బాధితులకు హరీష్ పరామర్శ

మృతుల కుటుంబాలకు 50 లక్షలు ఇవ్వాలని డిమాండ్

ఆర్గానిక్ పరిశ్రమ పేలుడులో క్షతగాత్రులై ఎంఎన్ఆర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, సునీత లక్ష్మారెడ్డి, మెదక్ భారాస అభ్యర్థి వెంకటరామరెడ్డి పరామర్శించారు. మృతుల కుటుంబాలకు రూ.50 లక్షలు, క్షతగాత్రులకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. మృతి చెందినవారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్నారు.



# నేత కార్మికులపై కాంగ్రెస్ కక్ష

వారి ఉపాధిపై దెబ్బకొట్టిన సర్కార్

కాంగ్రెస్ రాకతో చీకట్లు అలముకున్నాయి

వెంటనే ఆదుకునే ఏర్పాట్లు చేయాలి

సిఎం రేవంత్ రెడ్డికి కెటిఆర్ బహిరంగ లేఖ



నేతన్నలపై కాంగ్రెస్ సర్కారు కక్ష కట్టిందని, ఎందుకింత కక్ష అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు.నేతన్నలు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ఆదుకోరా?... కార్మికులు రోడ్డున పడ్డా కనికరించరా?.. అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు.

# ధూం ధాం..!

**బలం, బలగం చాటేలా తుక్కుగూడ సభ**

**లోక్‌సభ ఎన్నికల్లో పార్టీకి ఊపు తెచ్చే వ్యూహం**

**విజయవంతంగా ఆరు హామీల అమలుపై వివరణ**

**కేంద్రంలో అధికారంలోకి వస్తే పాంచ్ న్యాయ్ అమలు!**

**జన జాతర సభలోనే మ్యానిఫెస్టో విడుదలకూ చాన్స్**

**సభ ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న ముఖ్యమంత్రి, ఇతర నేతలు**



హైదరాబాద్, ఏప్రిల్ 4 (అక్షరం న్యూస్): అసెంబ్లీ ఎన్నికల ముందు గత ఏడాది సెప్టెంబరు 17న తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ భారీఎత్తున విజయ భేరి బహిరంగ సభను నిర్వహించింది. ఆరు గ్యారెంటీలను ప్రకటించింది! తెలంగాణలో అధికారాన్ని హస్తగతం చేసుకుంది! ఇప్పుడు అదే సెంటిమెంటుతో లోక్‌సభ ఎన్నికల ముందు కూడా శనివారం (ఏప్రిల్ 6) తుక్కుగూడలోనే 'జన జాతర' పేరిట భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయనుంది. పార్టీ అగ్ర నేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే తదితరులు హాజరు కానున్న ఈ సభను ధూం ధాంగా నిర్వహించాలని కసరత్తు చేస్తోంది. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆనాడు చెప్పిన ప్రతి హామీనీ అమలు చేస్తున్నామని వివరించనుంది! ఆరు గ్యారెంటీల తరహాలోనే.. కేంద్రంలో అధికారంలోకి వస్తే 'పాంచ్ న్యాయ్'ను అమలు చేస్తామని స్పష్టం చేయనుంది. వెరసి, తమ బలం, బలగం చాటేలా తుక్కుగూడ జన జాతర సభను నిర్వహించాలని

**ఊసరవెల్లి కంటే తొందరగా రంగులు మారుస్తున్నారు రేవంత్ రెడ్డి. అధికారంలోకి రాకముందు ఒకమాట వచ్చాక మరోమాట మాట్లాడుతున్నారు.**
**- ఈటల రాజేందర్, మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి.**



గురువారం ఏ కాలనీకి పోయినా, ఏ వాడకు పోయినా, అందరూ అడిగేది ఒక్కటే, మా కంటోన్మెంట్‌లో ఏ అభివృద్ధి పనులు జరిగినా కేంద్రప్రభుత్వం చేసిన పనులే కానీ, రాష్ట్రప్రభుత్వం నుండి ఎలాంటి పనులూ జరగలేదు. కాబట్టి ఈ లోక్‌సభ ఎన్నికలలో ఖచ్చితంగా బీజేపీనే గెలిపించుకుంటామంటున్నారు. ఇక్కడి కాలనీల ప్రజలు ఇప్పటికే నిర్ణయించుకున్నారు. వారు మోదీతో కలిసి నడుస్తామని చెప్పారు. నాతో కూడా చెప్తున్నారు. నిజమైన పేద ప్రజలను ఆదుకునే ప్రభుత్వం కేంద్రప్రభుత్వమే అని వారు అంటున్నారు. కరోనా సమయంలో నేను చేసిన సేవ ఇప్పటికీ గుర్తు పెట్టుకున్నామన్నారు. మీరు ఏ విషయం మాకు వివరించాల్సిన అవసరం లేదని, మీరు ఆర్థిక మంత్రిగా ఉన్న సమయంలో స్కూళ్లకు సన్నబియ్యం అన్నం పెట్టించిన సంగతి తాము మరిచిపోలేదని అంటున్నారు. కాంగ్రెస్ పార్టీకి, బీఆర్ఎస్ పార్టీకి డబ్బు మీదనే కానీ ప్రజా సంక్షేమం పట్ల శ్రద్ధ లేదు. త్రిపుల్ తలాక్ చట్టం తర్వాత ముస్లింలు కూడా మోదీకే మద్దతు పలుకుతున్నారు. ముస్లిం మహిళలు కూడా మోదీకే జై కొడుతున్నారు. కేవలం మూడు మాటలతో భార్యాభర్తలు విడిపోకూడదని కేంద్రప్రభుత్వం ఈ చట్టం చేసింది. ఇప్పుడు ప్రజలు 500, 1000 రూపాయలకు ఓట్లు వేసే పరిస్థితి లేదు. వారు చాలా ఆలోచించి ఓట్లు వేస్తున్నారు. మా ప్రచారం నేడు గౌతమ్ నగర్, మల్కాజ్ గిరిలలో ప్రచారం నిర్వహిస్తున్నాము. ఈ కంటోన్మెంట్ పరిధిలో మా కార్యకర్తలు అందరూ కలిసి మెలసి పనులు చేస్తున్నారు. ఈ విషయంలో చాలా సంతోషంగా ఉంది. వారు చాలా కమిటెడ్ కార్యకర్తలు. మొత్తం తెలంగాణలో ఇతర పార్టీలకు లేని కార్యకర్తలు, త్యాగశీలురు బీజేపీలో ఉన్నారు. వారు ఎలాంటి పదవులు కోరుకోవడం లేదు. మా జీవిత స్వప్నం బీజేపీ రాష్ట్రంలో అధికారంలోకి రావడమే అని చెప్తున్నారు. మల్కాజ్‌గిరి పార్లమెంటులో బీఆర్ఎస్ పార్టీకి డిపాజిట్ కూడా రాదు.

కాంగ్రెస్ పార్టీ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తుంది.

ఒక పార్టీలో గెలిచి, మరో పార్టీలో మారిపోయి, పదవులు పొందడం అనేది నీచమైన పని అని రేవంత్ రెడ్డి గతంలో చెప్పారు. అలా మారినవారిని పిచ్చికుక్కలని కొట్టినట్టు కొట్టమన్నారు.. కానీ పార్టీ మారిన దానం నాగేందర్‌కు ఎలా టిక్కెట్ ఇచ్చారో రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి. పొన్నాల లక్ష్మయ్య పార్టీ మారినప్పుడు చచ్చే వయసులో ఇదేం పని అన్నారు. మరి కేకే గారి పట్ల మీరు చేసింది ఏంటి? 11 శాతం ఉన్న మాదిగలకు ఒక్క సీటుఇవ్వకుండా మోసం చేసిన పార్టీ కాంగ్రెస్. రాత్ గయా బాత్ గయా అన్నట్టు మాట్లాడితే ప్రజలు మర్చిపోతారు అనుకోవద్దు.

కుప్పిగంతులు నడవవు.

# ప్రజాస్వామ్య పరిరక్షణ కాంగ్రెస్‌కే సాధ్యం

దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు ఏకైక దిక్కు కాంగ్రెస్ మాత్రమేనని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. అవాస్తవాలు మాట్లాడే బీఆర్ఎస్ ప్రతిపక్షంగా కూడా పనికిరాదని ఎద్దేవా చేశారు. 10 ఏళ్లు పాలించిన బీఆర్ఎస్ నాయకులు గత పాపాలకు బాధ్యత లేదంటే ఎలా అని నిలదీశారు. దేశ భద్రతకు వాడాల్సిన కమ్యూనికేషన్ వ్యవస్థను కేసీఆర్, కేటీఆర్ వ్యక్తిగత అవసరాలకు వినియోగించారని ధ్వజమెత్తారు. తుక్కుగూడలోని ' జన గర్జన' సభ ఏర్పాట్లను గురువారం నాడు పరిశీలించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కదం తొక్కుదాం.. కాంగ్రెస్ తడాఖా దేశానికి చాటుదామని పిలుపునిచ్చారు. తుక్కుగూడ ' జన గర్జన' సభ ఈ దేశానికి దిశానిర్దేశం చేయ నుందని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల మ్యానిఫెస్టోను తుక్కుగూడ సభ నుంచే ఏఐసీసీ నాయకత్వం ప్రకటించనుందని తెలిపారు. వ్యక్తిగత కుటుంబ జీవితాలు, వ్యాపారాలు, అధికారులు, జడ్జీలు ఏం మాట్లాడుకుంటున్నారో నిబంధనలకు విరుద్ధంగా బీఆర్ఎస్ నేతలు తెలుసుకున్నారని విరుచుకుపడ్డారు. జూన్ మాసంలో వచ్చిన వర్షాలను కేసీఆర్ ఒడిసి పట్టలేదన్నారు. అవసరం లేకున్నా గొప్పల కోసం నాగార్జున సాగర్ నీటిని కిందికి ఎందుకు వదిలారని ప్రశ్నించారు. 64.75 లక్షల మంది రైతులకు రైతుబంధును రైతుల ఖాతాల్లో వేశామని తెలిపారు. రైతుబీమా కింద రూ. 1500 కోట్ల ప్రీమియం ప్రభుత్వమే చెల్లించిందని అన్నారు. ప్రతినెలా ఒకటో తేదీనే ఉద్యోగులు, పెన్షనర్లకు జీతాలు అందజేస్తున్నామని చెప్పారు. 30 వేల ఉద్యోగాలను మూడు నెలల్లో ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని చెప్పారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేశామని అన్నారు. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు వరంగల్ నుంచి మహబూబ్‌నగర్ వరకు తుక్కుగూడ సభకు కదలి రావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ చేతగాని తనం వల్లే తెలంగాణలో నీటి ఎద్దడి వచ్చిందని భట్టి విక్రమార్క అన్నారు. వర్షాకాలంలో పడిన వర్షాల కారణంగా వచ్చిన నీటిని వడిసి పట్టుకోకుండా ఇప్పుడు రాష్ట్ర ప్రజలకు నీటిని ఎందుకు అందించడం లేదని మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. అయినా రాష్ట్రంలో నీటి సమస్య ఉండకూడదని యుద్ధ ప్రాతిపదికన పనిచేసి నీటి సమస్య లేకుండా చేశామని చెప్పారు. పొలాల్లో పెట్టే దిష్టి బొమ్మల వలే పొలాల వెంట మాజీ సీఎం కేసీఆర్ తిరుగుతూ నీళ్లు అందించలేదని మాట్లాడుతున్నారని మండిపడ్డారు. దశాబ్ద కాలంలో కాంగ్రెస్ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికీ పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ 12 నుంచి 14 ఎంపీ సీట్లు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌లో గతంలో ఉన్నవారు కూడా కాంగ్రెస్ నాయకులేనని బీఆర్ఎస్ ఖాళీ అవ్వడం ఖాయమన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు కాంగ్రెస్‌కి పోటీనే కాదని భట్టివిక్రమార్క చెప్పారు. దేశంలో బీజేపీ పతనం మొదలైంద న్నారు. యువత భవిష్యత్ దృష్ట్యా ఆచి తూచి ఓటు వేయాలని కోరారు. మనందరి భవిష్యత్ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మనం వేసే ఓటు మీద ఆధారపడి ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆర్థిక వ్యవస్థను, వనరులను అల్లకల్లోలం చేసిన దుర్మార్గపు పార్టీకి ప్రజలు గుణ పాఠం చెప్పారన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో ఎవరినైనా ప్రశ్నించాలంటే భయం, రాయాలంటే భయపడే పరిస్థితుల నుంచి ప్రతి పౌరుడు ఓటు వేసి ఆ పార్టీని బొంద పెట్టారని చెప్పారు. రాబోయే రోజుల్లో ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని కరెంట్ సమస్యలు రాకుండా మెరుగైన విద్యుత్ అందిస్తామని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి దగ్గర నుంచి మొదలు పెడితే తనతో పాటు ప్రతి మంత్రి రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్నారని చెప్పారు. బీఆర్ఎస్ వలే రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని తాకట్టు పెట్టం, పెట్టలేమన్నారు. సీఎం, మంత్రులు ఎవరు ఢిల్లీ వెళ్లిన ప్రజలకు కావాల్సిన సంక్షేమ పథకాలకు కావాల్సిన నిధులు తీసుకు రావడానికేనని వివరించారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి కావాల్సిన పనులకు అడ్డంకులు ఉంటే సీఎం రేవంత్ వెంటనే ఆ అడ్డంకులు తొలగించారని చెప్పారు. 10 ఏళ్ల నుంచి అభివృద్ధి పనులను గత బీఆర్ఎస్ ప్రభుత్వం గాలికొదిలేస్తే వాటిని గాడిలో పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కేవలం మూడు నెలల్లో ఏయే శాఖల్లో పెండింగ్ పనులు ఉన్నాయో ఆ పనులను పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. మ్మం జిల్లా సింగరేణి పుట్టిన ప్రాంతం, ఈ రోజు సింగరేణి గానీ, అత్యంత విద్యుత్ వెదజల్లే ప్రాంతమని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా కూడా రవాణా ఖర్చు తగ్గించేందుకు కృషి చేస్తున్నార న్నారు. ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా పని చేస్తుందన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు తుక్కుగూడ లో బహిరంగ సభ ఏర్పాటు చేసి 6 గ్యారెంటీలు ప్రకటించామని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ గ్యారెంటీలను అమలు చేశామని తెలిపారు. ఇప్పుడు అదే ప్రాంతంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి దేశంలో అమలు చేసే గ్యారెంటీల గురించి ఏఐసీసీ అగ్ర నేతలు ప్రకటిస్తారని అన్నారు. బహిరంగ సభను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ కలిసి విజయవంతం చేయాలని భట్టివిక్రమార్క పిలుపునిచ్చారు.

# ధూం ధాం..!

కాంగ్రెస్ పెద్దలు భావిస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఊపు తెచ్చే విధంగా దీనిని నిర్వహించాలని నిర్ణయించారు. జన జాతర సభకు పెద్ద ఎత్తున జన సమీకరణను చేయాలని పావులు కదుపుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, పార్టీ సీనియర్ నేతలు సభ ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. పదేళ్లుగా ప్రతిపక్షంలో ఉంటున్న కాంగ్రెస్ దేశంలోని పలు విపక్ష పార్టీలను కలుపుకొని ఇండియా కూటమిని ఏర్పాటు చేయడంతోపాటు దానికి నాయకత్వం వహిస్తున్న విషయం తెలిసిందే. మోదీ పదేళ్ల పాలనకు తెరదించి దేశంలో ప్రజాస్వామ్య వాతావరణాన్ని పునరుద్ధరించాలని భావిస్తోంది. ఇందుకు తుక్కుగూడ సభనే వేదికగా మార్చాలని భావిస్తోంది. తాము అధికారంలోకి వస్తే ఏం చేయబోతున్నామో తెలియజేసే మ్యానిఫెస్టోను ఈ వేదిక నుంచి విడుదల చేయనుంది. దీంతో ఈనెల 6న నిర్వహించే తుక్కుగూడ సభపై తెలంగాణ ప్రజలతోపాటు దేశంలోని ఇతర ప్రాంతాలు, రాజకీయ పార్టీల్లోనూ ఆసక్తి నెలకొంది. అలాగే, తెలంగాణపై కాంగ్రెస్ పార్టీ భారీ ఆశలు పెట్టుకున్న విషయం తెలిసిందే. ఇక్కడ 14 లోక్‌సభ సీట్లను గెలుచుకోవాలని వ్యూహాలు రచిస్తోంది. మూడు నెలల కిందట జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయ బావుటా ఎగుర వేసినట్లే.. లోక్‌సభ ఎన్నికల్లోనూ ఆ జైత్రయాత్రను కొనసాగించాలని భావిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం కొనసాగిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు, ప్రజాస్వామ్యయుతమైన పాలనతో రాష్ట్రంలో కాంగ్రెసకు సానుకూలత ఏర్పడిందని పార్టీ పెద్దలు అంచనా వేస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి రూ.10 లక్షలకు పెంపు, 30 వేల ఉద్యోగ నియామకాలు, 65 లక్షల మంది రైతుల ఖాతాల్లో రైతు బంధు జమతోపాటు ఇతర అనేక కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువైనట్టు అంచనా వేస్తున్నారు. దీనిని తమకు అనుకూలంగా మలచుకునేందుకు తుక్కుగూడ సభను వేదిక చేసుకోవాలని భావిస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తున్న పథకాలతోపాటు దేశవ్యాప్తంగా అమలు చేయాలని భావిస్తున్న పాంచ్ న్యాయ్‌ను తుక్కుగూడ వేదిక నుంచి దేశ ప్రజలకు ఆ పార్టీ అగ్ర నాయకత్వం తెలియజేయనుంది.

ఇదే కాంగ్రెస్ తొలి భారీ బహిరంగ సభ

ఇండియా కూటమికి నేతృత్వం వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ ఎన్నికలకు ముందు సొంతంగా ఏర్పాటు చేస్తున్న భారీ బహిరంగ సభ తుక్కుగూడ జన జాతర సభనే కావడం విశేషం. రాహుల్ గాంధీ న్యాయ్ యాత్ర ముగింపు సభను ముంబైలో నిర్వహించారు. దానికి కాంగ్రెసతోపాటు ఇండియా కూటమిలోని ఇతర పార్టీల నేతలు హాజరయ్యారు. అనంతరం, ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ అరెస్టు నేపథ్యంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే పేరిట ఇండియా కూటమి మార్చి 31న ఢిల్లీలోని రాంలీలా మైదాన్‌లో భారీ బహిరంగ సభను నిర్వహించింది. ఈ రెండూ ఇండియా కూటమి ఆధ్వర్యంలో జరిగిన సభలే. వీటి తర్వాత దేశవ్యాప్తంగా ఇండియా కూటమిపై ప్రజల విశ్వాసం మరింత పెరిగిందని కాంగ్రెస్ నేతలు అంచనా వేస్తున్నారు. ఆ విశ్వాసాన్ని రెట్టింపు చేసేలా జన జాతర సభను నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. దాంతో, ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న సభను విజయవంతం చేయడంపై పీసీసీ అధ్యక్షునిగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. ఇప్పటికే రెండుసార్లు ఆయన సభ ప్రాంగణాన్ని పరిశీలించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆయన ఆదేశాలతో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ నాయకులంతా సభ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. పది లక్షలకు తగ్గకుండా ప్రజలు హాజరయ్యే అవకాశం ఉందని, దాంతో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూసేందుకు ప్రతి అంశంపైనా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని నిర్ణయించారు. మూడు నెలల కిందట ప్రజల మనసులు గెలుచుకున్న తమ ప్రభుత్వం.. ఈ కొద్దికాలంలోనే వారి మన్ననలు మరింతగా పొందిందనే విషయాన్ని నిరూపించుకునేందుకు, తమ బలం, బలగం చాటుకునేందుకు కాంగ్రెస్ నాయకులు ప్రయత్నిస్తున్నారు. జన జాతర వేదికగా తమ బలం చాటి చెప్పి దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీలో సమరోత్సాహం నింపేందుకు కృషి చేయాలని నిర్ణయించారు.

# కవిత బెయిల్ పిటిషన్ విచారణ పూర్తి

## తుది తీర్పు సోమవారానికి వాయిదా



లిక్కర్ స్కాం కేసులో తీహార్ జైలులో ఉన్న ఎమ్మెల్సీ కవిత.. తన కుమారుడికి పరీక్షలు ఉన్నాయని అందుకుగాను తనకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని రౌస్ అవెన్యూ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై నేడు వాదనలు జరిగాయి.. కవిత తరుపున కపిల్ సిబాల్ తన వాదనలు వినిపించారు.. కాగా కవిత వేసిన పిటిషన్ ను విచారించిన ధర్మాసనం తీర్పును సోమవారం వెల్లడిస్తామని చెప్పింది.

కోర్టులో వాదనలు ఇలా..

బెయిల్‌ను తీవ్రంగా వ్యతిరేకించిన ఈడీ

కవిత బయటకు వెళ్తే సాక్ష్యాలను తారుమారు చేస్తారన్న ఈడీ

ఇప్పటికే ఇద్దరు, ముగ్గురు సాక్ష్యుల్ని కవిత ప్రభావితం చేసే ప్రయత్నం చేశారు- ఈడీ

లిక్కర్ స్కామ్‌లో కవితకు సంబంధించిన ఆధారాలను.. నేరుగా జడ్జికి చూపెట్టిన ఈడీ అధికారులు

కవిత ప్లాన్ మేరకే రూ.100 కోట్లు ఆప్‌కు లంచంగా ఇచ్చారు.

కవిత లిక్కర్ కేసులో కీలకంగా ఉన్నారు.

కవిత తన ఫోన్లలో డేటాను ఫార్మాట్ చేశారు.

వాట్సప్, ఫేస్ టైముల డేటా కూడా లేదు.

మేం నోటీసులు ఇచ్చాక 4 ఫోన్లలో డేటా ఫార్మాట్ చేశారు-ఈడీ.

డిజిటల్ ఆధారాలు లేకుండా జాగ్రత్తపడ్డారు.

లిక్కర్ కేసు దర్యాప్తు కీలక దశకు చేరుకున్న టైమ్‌లో.. కవితకు బెయిల్ ఇస్తే విచారణ కు ఇబ్బంది- ఈడీ.

లిక్కర్‌స్కామ్‌లో అరుణ్ పిళ్ళై కవితకు బినామీగా ఉన్నారు.

ఇండో స్పిరిట్‌లో 33 శాతం వాటా కవిత, అరుణ్ పిళ్లైదే..-ఈడీ

దినేష్ అరోరా అప్రూవర్‌గా మారాక అన్ని విషయాలు చెప్పాడు.

# యు.పి.ఎస్.సి. - సి.ఎస్.ఏ.టి. 2025 పరీక్ష కోసం మైనారిటీస్ అభ్యర్థులకు ఉచిత కోచింగ్

**జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్**
**ఏప్రిల్ 12 లోపు ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి**
**ఏప్రిల్ 28న మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలలో స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహణ**

**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ -04 అక్షరం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్, మైనారిటీల సంక్షేమ శాఖ, హైదరాబాద్ ద్వారా యు.పి.ఎస్.సి. - సి.ఎస్.ఏ.టి. 2025 పరీక్ష కోసం 2024-25 విద్యాసంవత్సరంలో 100 మంది మైనారిటీస్ అభ్యర్థులకు ఉచిత కోచింగ్ ను అందించనున్నట్లు, అర్హులైన మైనార్టీ అభ్యర్థులు ఏప్రిల్ 12 లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.


ఇట్టి శిక్షణకు రిజర్వేషన్ల నియమం ప్రకారం మహిళా అభ్యర్థులకు 33.33 శాతం సీట్లు, అన్ని రిజర్వ్ కేటగిరీలలో వికలాంగులకు 3 శాతం సీట్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు.

హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్ లో మొదటిసారి ప్రవేశం పొందే అభ్యర్థులందరూ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలని, ప్రవేశం పూర్తిగా మెరిట్ ప్రాతిపదికన ఉంటుందని, యుపిఎస్సి (సిఎస్ఎటి -2025) యొక్క సివిల్ సర్వీసెస్ ఆప్టిట్యూడ్ టెస్ట్ లో ప్రవేశం కోసం తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోని సాధారణ / ప్రొఫెషనల్ డిగ్రీ పూర్తి చేసిన మైనారిటీస్ అభ్యర్థులు ఆన్‌లైన్ %ఖఖఖ్.ఎతీవఅరవశ్రీఖఅస్త్రుఖు.ఎస్త్రన్త్ర.స్త్రశీజ.ఱఅ% అనే వెబ్ సైట్ ద్వారా ఏప్రిల్ 12 లోగా దరఖాస్తులు చేయాలని, స్క్రీనింగ్ టెస్ట్ ఏప్రిల్ 28న ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జిల్లా కేంద్రంలోని మైనారిటీ గురుకుల బాలికల పాఠశాల, రంగంపల్లిలో నిర్వహించబడు తుందని, అర్హులైన ఆసక్తి కలిగిన మైనారిటీ విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 040-23236112 లో పని రోజుల్లో సంప్రదించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ ఆ ప్రకటనలో తెలిపారు.



# నిరుపేద వధువు వివాహం కి ఆర్థిక సహాయం చేసిన రామకృష్ణ సేవా సమితి

**-సాంబారి కావ్య వివాహం కి సహాయం చేసిన**
**-చొప్పదండి రామకృష్ణ సేవా సమితి , సభ్యులు,**
**-సేవా సమితి ద్వారా సహాయం చేసిన ఇతర దాతలు**



**చొప్పదండి/ కరీంనగర్,ఏప్రిల్ 04 (అక్షరం న్యూస్ )**

కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణంలోని నిరుపేద యువతి సాంబారి కావ్య వివాహం నకు చొప్పదండి రామకృష్ణ సేవా సమితి వారు, అలాగే రామకృష్ణ సేవా సమితి ద్వారా ఇతర దాతలు కూడా ఆర్థిక సహాయం చేసినారు. రామకృష్ణ సేవా సమితి వారు చొప్పదండి లో గత కొన్ని సంవత్సరాలనుండి సేవా కార్యక్రమం లు చేస్తున్నారు.మానవసేవే మాధవ సేవ మాధవ సేవగా సర్వ ప్రాణి సేవ భగవాన్ రామకృష్ణ పరమహంస దివ్య ఆశీస్సులతో, స్వామి వివేకానంద బోధనలు, రచనల ప్రేరణతో రామకృష్ణ సేవాసమితి చొప్పదండి వారు చేస్తున్న వివిధ సేవా కార్యక్రమం లలో భాగం గా చొప్పదండి పట్టణం కి చెందిన నిరుపేద కుటుంబం సాంబారి మంజుల కీర్తిశేషులు సుదర్శనం కూతురు కావ్య వివాహము కు సేవా సమితి సభ్యులు, దాతల ద్వారా సేకరించిన నగదు రామకృష్ణ సేవా సమితి సభ్యులు :- 1)ఉడుత శంకరార్య 1500౧00 2)కొక్కుల కనకయ్య 1116౦00 3)చెట్ల రామ్ కిషన్ 1116౦00 4)సిరిపురం గంగారం 1111౦00 5)బొద్దుల వెంకటేశం 500౧00 6)వల్లాల జగన్ 516౦00 7)కొంజర్ల నరేందర్ 516౦00 8)దూస రామస్వామి 516౦00 9)పైడ మహేష్ 1000౧00 10)రామగిరి రాజయ్య ౧216౦00 11)సిరిపురం భూమయ్య -516౦00 12)గుప్తదానం-216౦00 రామకృష్ణ సేవా సమితి ద్వారా మొత్తం 23339౦00 రూపాయలు ను అందించారు.అలాగే రామకృష్ణ సేవా సమితి ద్వారా దాతలు:- సింహాచలం హరికృష్ణ -2000౧00 లు,కొక్కుల నరేష్ 1116౦00 లు,.బొద్దుల గంగయ్య పెద్ద పల్లి ఆర్డీవో 1000౧00 రూపాయలు,,సింహాచలం ప్రభాకర్ ఆచార్య -1116౦00 లు,తాళ్లపల్లి గంగయ్య - 1116౦00లు,పెరుమండ్ల మానస- గంగయ్య 1116౦00, వడ్లూరి గంగరాజు -1116౦00 ,గోరంట్ల తిరుపతి ౧-1000౧00 , రామ్ లక్ష్మణ్ సిసి మిల్లర్ ౧1016౦00 బొల్లం ప్రవీణ్ ౧1116౦00 , కొండ శ్రీనివాస్ ౧1116౦00 ,సాంబారి కనకయ్య ౧516౦00 ల రూపాయలు మొత్తం 36683౦00 రూపాయలు నూతన వధువు సాంబారి కావ్య తల్లి మంజుల కి నగదు అందించారు . ఈ సహాయ కార్యక్రమానికి సహకరించిన సేవా సమితి సభ్యులు, దాతలకు పేరుపేరున హృదయ పూర్వక కృతజ్ఞతలను చొప్పదండి రామకృష్ణ సేవా సమితి వారు తెలియచేసారు.

# మారుతున్న కాలంతో పోటీ పడితేనే విజయాలు సొంతం చేసుకోగలం

## నేరేడుచర్ల మండల విద్యాధికారి పి. చత్రు నాయక్.




**సూర్యాపేట/నేరేడుచర్ల, ఏప్రిల్ 04 (అక్షరం న్యూస్ ):-**
ప్రస్తుత పోటీ ప్రపంచంలో కాలానికి అనుగుణంగా పరిగెడితేనే విజయాలు సాధించగలమని మండల విద్యాధికారి పి. చత్రునాయక్ అన్నారు. స్థానిక శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో యులిప్స్ అనే అంతర్జాతీయ విద్యారంగ సంస్థ సహకారంతో ఏర్పాటుచేసిన డిజిటల్ ఎడ్యుకేషన్ కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాతకాలంలో ఆశ్రమాలలో చెట్ల కింద నుండి ప్రారంభించబడిన విద్యా విధానము రకరకాల మార్పులకు లోనవుతూ నేడు కంప్యూటర్ ఆధారిత బోధనా స్థాయికి చేరుకున్నదని, ఆ పరిజ్ఞానంతోనే నేడు చంద్రయాన్ లాంటి ఉపగ్రహాలని పంపే స్థాయికి భారతదేశం చేరుకున్నదని, కావున విద్యార్థులు పాఠశాల యజమాన్యం వారు ఏర్పాటుచేసిన కంప్యూటర్ ల్యాబ్ ఉపయోగించుకొని, వివిధ రంగాలలో ఉన్నత స్థాయికి చేరాలని కోరారు. ఈ




సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కొణతం. సీతారాం రెడ్డి, మాట్లాడుచు యులిప్స్ అంతర్జాతీయ విద్యా రంగ సంస్థ తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 30 పాఠశాలలతో టై అవ్వగా, తమది ఆరవ పాఠశాల అని , 1997 వ సంవత్సరంలోనే నేరేడుచర్లలో మొట్టమొదటిసారిగా శ్రీ సాయి రామ్ టెక్ కంప్యూటర్ అకాడమీ నెలకొల్పి విద్యా, ఉద్యోగ, వ్యాపార,గృహిణులకు కంప్యూటర్ అందించామని, అప్పటినుండి మారుతున్న కాలానుగుణంగా ఎప్పటికప్పుడు విద్యార్థులకు తగిన తోడ్పాటును అందిస్తూన్నామని,అందులో భాగంగానే ఎన్. ఈ. పి 2020 విద్యా విధాన అమలుకై డిజిటల్ కంప్యూటర్ బేస్డ్ స్కిల్ డెవలప్మెంట్ ఎడ్యుకేషన్ ను విద్యార్థులకు అందించాలనే ఉద్దేశంతో ప్రస్తుతం కంప్యూటర్ ల్యాబ్ ను ఏర్పాటు చేశామని, స్పేస్ సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,రోబోటిక్స్,కంప్యూటర్ సైన్స్ లాంటి వివిధ రకాల 17 లక్ష్యాలను విద్యార్థిని విద్యార్థులు ఉపయోగించుకొని ఆయా రంగాలలో ఉన్నతస్థాయిలో నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయని,ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పోలింగ్ నిబంధనలపై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

## సహాయ రిటర్నింగ్ అధికారి బి.గంగయ్య

**మే 13న ఉదయం మాక్ పోల్ నిర్వహించాలి**
**ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలింగ్, సహాయ పోలింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించిన సహాయ రిటర్నింగ్ అధికారి**

**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ -04 అక్షరం న్యూస్**



పోలింగ్ రోజు పాటించాల్సిన నిబంధనలపై పోలింగ్ అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని పెద్దపల్లి పార్లమెంటరీ నియోజకవర్గం పెద్దపల్లి శాసనసభ సెగ్మెంట్ సహాయ రిటర్నింగ్ అధికారి బి.గంగయ్య అన్నారు. గురువారం పెద్దపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో పోలింగ్, సహాయ పోలింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో సహాయ రిటర్నింగ్ అధికారి బి.గంగయ్య మాట్లాడుతూ, మే13న జరిగే పోలింగ్ ను విజయవంతం చేసేందుకు పోలింగ్ అధికారులు ఎన్నికల కమీషన్ నిబంధనలు, మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గతంలో అనేక మార్లు పోలింగ్ విధులు నిర్వహించినప్పటికీ ప్రతి ఎన్నిక ప్రత్యేకంగా ఉంటుందని, కొత్త నిబంధనలు వస్తుంటాయని, అధికారులు ఎవరూ నిర్లక్ష్యం వహించకుండా పోలింగ్ నిర్వహణ పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పోలింగ్ అధికారులు ఉదయం మాక్ పోలింగ్ నిర్వహించాలని, మాక్ పోలింగ్ ముగిసిన తర్వాత వివిప్యాట్ లో స్లిప్పులను తొలగించాలని, సి.ఆర్.సి తప్పినిసరిగ్గా చేయాలని, పోలింగ్ ముగిసిన తర్వాత కంట్రోల్ యూనిట్లో తప్పనిసరిగా క్లోజ్ బటన్ నొక్కాలని తెలిపారు. పోలింగ్ రోజు ప్రతి రెండు గంటలకు పోలింగ్ కేంద్రంలో నమోదవుతున్న పోలింగ్ శాతం వివరాలను అందజేయాలని, పోలింగ్ ముగిసే సమయంలో సంబంధిత నిబంధనలను పాటిస్తూ అవసరమైన రిపోర్టులు అందజేయాలని పేర్కొన్నారు. పోలింగ్ సమయంలో ఇబ్బందులు ఎదురైతే వెంటనే సెక్టార్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. పోలింగ్ కేంద్రానికి వచ్చిన ఓటర్ గుర్తింపు కార్డు పరిశీలించి, ఓటరు జాబితాలో ఉన్న అతని వివరాలు చూసుకుని, రిజిస్టర్ లో పేరు నమోదు చేయాలన్నారు.ఈ శిక్షణా కార్యక్రమంలో తహశీల్దార్ రాజ్ కుమార్, పాఠశాల అకాడమిక్ అధికారి పి.ఎం. షేక్, రెవెన్యూ అధికారులు, పోలింగ్, సహాయ పోలింగ్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి అవసరాల కోసం చెరువులు నింపాలి..

## సిపిఐ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి...

**సూర్యాపేట/ నేరేడుచర్ల/ఏప్రిల్ 04 (అక్షరం న్యూస్):-**
సాగర్ ఆయకట్టు కింద ఉన్న నల్లగొండ మరియు సూర్యాపేట జిల్లాలోని చెరువులను కూడా తాగునీటి అవసరాలకు నింపాలని సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యవర్గ సభ్యుడు బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు, జిల్లా మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.గురువారం నాడు ఆయన నేరేడుచర్లలో సిపిఐ ముఖ్య నాయకులతో కలిసి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో గత నెలలో కూడా తాగునీటి అవసరాల కోసం సాగర్ నుండి నీరు విడుదల చేసి ఖమ్మం జిల్లాలోని పాలేరు చెరువును మాత్రమే నింపారని, మళ్లీ ఇప్పుడు నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి రోజుకు 5000 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తూ పాలేరు చెరువుకే నీరు తరలిస్తున్నారు తప్ప సూర్యాపేట జిల్లాలోని ఏ ఒక్క చెరువును నింపకపోతే భూగర్భ జలాలు ఎలా పెరుగుతాయని ఏప్రిల్,మే నెలల్లో మనుషులకు మరియు పశుపక్షాదులకు తాగునీరు ఎలా అని ఆయన ప్రశ్నించారు. నేరేడుచర్లలోని సోమవారం చెరువు నింపితే అక్కడ నుంచి కల్లూరు కు కల్లూరు నుంచి పెంచికల్ దిన్న కు అక్కడి నుంచి చింతకుంట్ల మరియు చిల్లిపల్లి చెరువులను అలుగుల ద్వారా నింప వచ్చునిఈ ప్రాంతంలోని గొలుసు కట్టు చెరువులన్నీ నింపవచ్చని తద్వారా కొంతమేరకైనా తాగునీటి లభ్యత ఏర్పడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.కల్లూరు చెరువు నింపి చెరువు కట్టకు మేజర్ ఏర్పాటు చేస్తే రెండు రోజుల్లోనే ఈ చెర్లన్నీ నిండిపోతాయని ఇలాంటి కరువు మరియు నీటికి కటకట అయినప్పుడు ఆ మేజర్ ఉపయోగపడుతుందని తక్షణమే చెరువు కట్టకు మేజర్ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు సాగరు నుంచి తాగునీరు విడుదల చేస్తారని ప్రభుత్వం ప్రకటించగానే ఈ ప్రాంత ప్రజలు ఎంతో సంతోషించారని కానీ సూర్యాపేట జిల్లా దాటి 100 కిలోమీటర్ల ఆవల ఉన్న పాలేరు



చెరువు నింపడంకోసం ఇక్కడ పోలీసు పహారా పెట్టి మరీ దౌర్జన్యంగానీళ్ళనుతరలించకపోతుంటే ఇక్కడి ప్రజల కడుపులు మండిపోతున్నాయని ఇప్పటికైనా ఈ జిల్లా శాసనసభ్యులు జోక్యం చేసుకొని ప్రభుత్వాన్ని ఒప్పించి ఈ ప్రాంత చెరువులను నింపాలని ఆయన డిమాండ్ చేశారు.ఆయన వెంట వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను ఏఐటీయూసీ మండలాధ్యక్షుడు ఉదరవెంకన్న ఏఐఎస్ఎఫ్ నాయకులుకొమ్రాజు వెంకట్, సిపిఐ నాయకులు బెల్లంకొండ గోవిందు గౌడ్ ఉన్నారు

# కరువు రాజకీయాలు చేస్తున్నారు.

## గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా నీటి ఎద్దడి.మంత్రి తుమ్మల.



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఏప్రిల్ 4 /అక్షరం న్యూస్:/**
పకృతి వైపరీత్యాల కారణంగా రాష్ట్రంలో నీటి జలాలు అడుగంటి పోయాయని ఇదే సాగతో టిఆర్ఎస్ పార్టీ కరువు రాజకీయాలు చేయడం ఎంతవరకు సమంజసం అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రతిపక్ష పార్టీ నేతలను ప్రశ్నించారు. గురువారం ఖమ్మం నగరంలోని వీడియోస్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నియోజకవర్గ ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్య పాలనతో రాష్ట్రంలో నీటి ఎద్దడి వచ్చిందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి4 నెలలో నీటి ఎద్దడి పంటలు నీటి ఎద్దడి పంటలు ఎండిపోవడం లాంటి సాకులు మాపై రుద్దటంసరైనది కాదని అన్నారు. రాష్ట్రంలో రైతులకు రైతుబంధు మంజూరు చేసినట్టు తెలిపారు. ఖమ్మం జిల్లాలో రైతులు వరి కోతలు చేస్తున్నారని జిల్లాలో పెద్ద మొత్తంలో పంట నష్టం జరగలేదన్నారు. జిల్లాలో సాగు తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా సాగర్ ఎడమ కాలవ ద్వారా పాలేరు రిజర్వాయర్ ను నింపుతున్నామన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈనెల 6న తుక్కుగూడలో జనజాతర పేరిట భారీ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ భారీ సభకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కదిలి వస్తుందన్నారు. జిల్లాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ఈ సభకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ నగర అధ్యక్షుడు మహమ్మద్ జావిద్ నగర కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లురవిని అత్యధిక మెజార్టీతో గెలిపించండి

**-నడిగడ్డ ప్రాంతానికి భారతీయ జనతా పార్టీ తీరని అన్యాయం చేసింది**
**-విలేకరుల సమావేశంలో వెల్లడించిన గాలి రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి**



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/ఏప్రిల్04/అక్షరం న్యూస్:-**
మండల పరిధిలోరాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉన్న మల్లు రవి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఏఐసీసీ కార్యదర్శి మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎస్ఏ సంపత్ కుమార్ ఆదేశానుసారం గురువారం జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ తాలూకా అయిజ పట్టణ పాత బస్టాండ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 నుండి గడిచిన 10 ఏళ్లలో టిఆర్ఎస్ బిజెపి పార్టీలు తెలంగాణ రాష్ట్రంలో అవినీతితో రాజ్యమేలాయని విమర్శించారు. అందుకే మొన్నటి రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ ను ప్రజలు ఇంటికి పంపించారని.. అదే రీతిలో బిజెపిని కూడా పార్లమెంట్ ఎన్నికల్లో ఇంటికి పంపించాలని ప్రజలను కోరారు కర్ణాటక రాష్ట్రంలో ఆల్మట్టి అప్రబద్ధ అను రెండు డ్యాములకు జాతీయ హోదా కల్పించి తెలంగాణ రాష్ట్రానికి కాకుండా నడిగడ్డ ప్రాంతానికి తీరని అన్యాయం చేశారని దుయ్యపట్టారు. ప్రతి రాష్ట్రంలో ఒక ప్రాజెక్టుకు మాత్రమే జాతీయ హోదా కల్పించే చట్టం ఉండగా కర్ణాటకలో రెండు ప్రాజెక్టులకు ఎలా కల్పించారని ప్రశ్నించారు. తెలంగాణలో ఉన్న ఏ ఒక్క ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అన్యాయం చేశారని బిజెపి పై నిప్పులు జరిగారు.కరోనా సమయంలో మూతపడ్డ ఇండస్ట్రియల్లను కాపాడకుండా 14 లక్షల ఉద్యోగులను బజారుపాలు చేశారని బిజెపిని విమర్శించారు తెలంగాణ ప్రాంతంలో నడిగడ్డ ప్రాంతానికి రావాల్సిన రైతు ధాన్య నిలువ గల కర్మగారాలను రాకుండా బిజెపి అడ్డుకొని తీరం నష్టం చేసిందన్నారు. ఈ విధంగా చెప్పుకుంటూ పోతే బిజెపి చేసిన అభివృద్ధి దేశంలో ఎక్కడా లేదని కేవలం మతాల, కులాల మధ్య చిచ్చులు పెట్టి ఓట్లను దండుకుంటుందే తప్ప ఏనాడు అభివృద్ధి విషయంలో ముందడుగు వేయలేదని మోదీ ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి, మండల అధ్యక్షులు జయన్న ,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మద్దిలేటి,జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివుడు,బీసీ సెల్ ఉపాధ్యక్షులు పాండురంగ, కౌన్సిలర్ రాణేమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## -తహసిల్దార్ జహీద్ పాషా



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా ఏప్రిల్ 4 అక్షరం న్యూస్:**
వరి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ జహీద్ పాషా అన్నారు. గురువారం రోజున పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభం చేసిన కాల్వ శ్రీరాంపూర్ తాసిల్దారు జాహిద్ పాషా కాల్వ శ్రీరాంపూర్ మండలం తో పాటు రాయపేట, లక్ష్మీపూర్, గంగారం గ్రామాలలోని ఐకెపి మరియు సింగిల్ విండో ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభం చేయడం జరిగింది ఇట్టి అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని సూచించారు. రైతులు దళారులను నమ్మి ప్రైవేటు వ్యక్తులకు వడ్లు అమ్మ వద్దని ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు రేటు ఏ' గ్రేడ్ రకానికి 2003, బి' గ్రేడ్ రకానికి 2183 రూపాయలు పొందాలని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో కోలేటి శ్రీనివాస్, నిర్మల, ఎరబాటి రవి సొసైటీ సిబ్బంది ఐకెపి వివోలు, సిఏలు, రైతులు, హమాలీలు, పాల్గొన్నారు

# మహాగణపతి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

**పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 04 అక్షరం న్యూస్**



పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే విజయరమణ రావు వారి సతీమణి పావని మరియు కుటుంబ సమేతంగా మహా గణపతి హోమాన్ని వేదమూర్తులైన బ్రాహ్మణుల చేత మంత్రోచ్ఛారణల మధ్య గురువారం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వేద పండితులు ఎమ్మెల్యే దంపతులకు ఆశీర్వచనాలు అందజేశారు గణపతి పూజ కార్యక్రమానికి నియోజకవర్గంలోని పలు మండలాల కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు యువకులు అభిమానులు కార్యకర్తలు మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# చలివేంద్రాన్ని ప్రారంభించిన అదనపు కలెక్టర్ అరుణశ్రీ ఐఏఎస్.

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఏప్రిల్ 4/అక్షరం న్యూస్:**



రామగుండం మండల తాసిల్దార్ కార్యాలయానికి ప్రతినిత్యం కులం నివాసం ఆదాయం దృవీకరణ పత్రాల కొరకు ఇతరత్రా భూములకు వ్యవసాయ భూములకు సంబంధించి వస్తున్న ప్రజల కోసం వారి దాహార్తిని తీర్చేందుకు రామగుండం తాసిల్దార్ కార్యాలయం ముందు చలివేంద్రాన్ని గురువారం పెద్దపెల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) జల్ద అరుణ శ్రీ ఐఏఎస్ ప్రారంభించారు రామగుండం తాసిల్దార్ కార్యాలయం,వివిధ సర్టిఫికెట్లు ఇతర పనుల కొరకు వచ్చే పుర ప్రజల కొరకు ఇట్టి చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో రామగుండం తాసిల్దార్ కుమారస్వామి రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# కిరాణా షాపుల్లో తనిఖీలు.

## నిషేధిత ప్లాస్టిక్ స్వాధీనం చేసుకున్న నగరపాలక సంస్థ అధికారులు.

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఏప్రిల్ 4/అక్షరం న్యూస్:**



రామగుండం నగర పాలక సంస్థ అధికారులు గురువారం రమేష్ నగర్ లోని కిరాణా షాపుల్లో తనిఖీలు నిర్వహించి నిషేధిత ప్లాస్టిక్ స్వాధీనం చేసుకున్నారు.ఈ తనిఖీలలో నగర పాలక సంస్థ హెల్త్ అసిస్టెంట్ కిరణ్, ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ మధుకర్, ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ క్షేత్రాలను సందర్శించిన ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపల్లి సతీష్.



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఏప్రిల్ 4/అక్షరం న్యూస్:**
దేశంలోని ప్రముఖ క్షేత్రాలను ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపల్లి సతీష్‌తోపాటు అంబేద్కర్ సంఘం నాయకులు సందర్శించారు.గత వారం రోజులుగా వారు దేశంలోని ప్రముఖ క్షేత్రాలను దర్శిస్తున్నారు.ఇందులో భాగంలో ఇప్పటి వరకు ప్రయాగ్ ఘాట్‌లోని గంగ, యమున, సరస్వతి త్రివేణి సంగమం,కాశీలోని మణికర్ణిక ఘాట్, హరిశ్చంద్ర ఘాట్‌తోపాటు మొత్తం 84 ఘాట్లను, అదేవిధంగా కాశీ విశ్వేశ్వరున్ని,అన్నపూర్ణమ్మను, కాశీ విశాలాక్ష్మి దేవిని,వారహి మాతను దర్శించుకున్నారు. అదేవిధంగా గయాలోని విష్ణు టెంపుల్‌ను, వాటహ వృక్షంను దర్శించారు.అంతేగాకుండా బీహార్‌లోని ఎంతో ప్రసిద్ధమైన బుద్ధ గయా టెంపుల్‌లో గల గౌతమ బుద్ధున్ని దర్శించి,గౌతమ బుద్ధునికి జ్ఞానోదయం అయిన వృక్షంను దర్శించారు.అక్కడి విశిష్టతలను వారు తెలుసుకున్నారు.ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపల్లి సతీష్‌తోపాటు అంబేద్కర్ సంఘం నాయకులు ఆరెల్లి చంద్రమోహన్,ఆరెల్లి సంజయ్,ఆరెల్లి ఎల్లయ్య,కండె కొంరయ్య,లక్ష్మయ్య,సురేష్,నరేష్,శంకర్ తదితరులున్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం.



**రామగిరి/పెద్దపల్లి/ఏప్రిల్ 4/అక్షరం న్యూస్:**
మండలంలోని కల్వచర్ల ,లొంక కేసారం,నాగేపల్లి, నవాబుపేట, లద్నాపూర్, రాజాపూర్, గ్రామాల్లో దాన్యం కొనుగోలు కేంద్రాలను డిఆర్డిఓ రవీందర్ గురువారం ప్రారంభించారు.అనంతరం రైతులతో మాట్లాడి ధాన్యానికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డిఆర్డిఓ మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు.తూకంలో ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా సరైన విధంగా నిర్వహించాలన్నారు కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం రవి, ఏపిఎం స్వరూప రాణి, సిసి లు శంకర్, రమేష్ శోభారాణి సిబ్బంది పాల్గొన్నారు.

## పొంగులేటి ప్రసాద్ రెడ్డి ముమ్మర పర్యటన




**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఏప్రిల్ 4/అక్షరం న్యూస్ :/**
కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి గురువారం ముమ్మరంగా పర్యటించారు. ఖమ్మం జూబ్లీక్లబ్ ఫంక్షన్ హాల్ లో వేమి శెట్టి నరేష్ కుమార్తె ఓణీ అలంకరణ వేడుకకు హాజరై దీవించారు. జిల్లా కోర్టు సమీపంలో కార్పొరేటర్ సరిపూడి సతీష్, అల్లీ పురంలో రావూరి సైదుబాబు నూతన గృహప్రవేశాలకు ప్రసాద్ రెడ్డి హాజరై.. శుభాకాంక్షలు తెలిపారు. అల్లీపురంలోనే మధ్యాహ్న భోజనం చేశారు. తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన సాయి మదీన పెట్రోల్ బంకును ప్రాంభించారు. ఖమ్మం రూరల్ మండలం బారుగూడెం లో కంట మహేశ్వరాలయంలో యంత్ర విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. గోళ్లపాడు లో కూడా స్వామివారి విగ్రహ ప్రతిష్ట వేడుకకు హాజరయ్యారు. ఇంకా గూడూరు పాడు, జాన్ బాధ్ తండా ల్లో వివాహ వేడుకలకు హాజరై.. నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈతకు వెళ్లి పదవ తరగతి విద్యార్థి మృతి

### కంచర్ల లో విషాదం



**రాజన్న సిరిసిల్ల జిల్లా /ఎల్లారెడ్డిపేట్ /అక్షరం న్యూస్ /ఏప్రిల్ :4**
వీర్నపల్లి మండలం కంచర్ల గ్రామానికి చెందిన కొమిరే హారి కృష్ణ (16 ) అనే పదో తరగతి విద్యార్థి ఈతకు వెళ్లి ఈత రాకపోవడంతో అల్మాస్పూర్ శివారులోని రంగం చెరువు లో గురువారం మరణించాడు, కంచర్ల గ్రామానికి చెందిన వడ్డెర కులానికి చెందిన కొమిరే హారి కృష్ణ , కొమిరే రాకేష్ లు ఇద్దరు విద్యార్థులు కలిసి ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్పూర్ గ్రామ శివారులోని రంగం చెరువు వద్ద కు ఈతకు వెళ్ళారు, హరికృష్ణతో వెళ్లిన మరో విద్యార్థి రాకేష్ బహిర్భూమికి వెళ్లి కాలకృత్యాలు తీర్చుకొని తిరిగి చెరువులో ఈత కొట్టడానికి వచ్చే వరకు హరికృష్ణ చెరువు నీటిలో దూకాడు అతనికి ఈత రాకపోవడంతో అదే నీటిలో మునిగి మరణించాడు,దీంతో భయందోళనలకు గురైన రాకేష్ వెంటనే కంచర్ల గ్రామానికి వెళ్లి ఈ విషయం అతని కుటుంబ సభ్యులకు ఇతరులకు గ్రామస్తులకు తెలపడంతో వారు హుటాహుటిన రంగం చెరువు వద్దకు చేరుకొని నీటిలో మునిగి మరణించగా హరికృష్ణ మృతదేహాన్ని కంచర్ల గ్రామస్తులు కొందరు నీటి నుంచి ఒడ్డుకు చేర్చారు , హరికృష్ణ మృత దేహాన్ని చూసి తల్లిదండ్రులు లక్ష్మి , వెంకటి సోదరుడు రాజ్ కుమార్ బంధుమిత్రులు బోరున విలపించారు,పదవ తరగతి పరీక్ష మొన్ననే రాస్థివిగదా బిడ్డ వాటి ఫలితాలు కూడా రాకపాయే మరణిస్తివి బిడ్డా అంటూ వారు కన్నీటి పర్యాంతమయ్యారు . దీంతో ఆ ప్రాంతమంతా శోకసముద్రమయ్యింది, ఈ సంఘటనతో కంచర్లలో విషాదం అలుముకుంది, ఎల్లారెడ్డిపేట పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం హారి కృష్ణ మృతదేహాన్ని సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు, అనంతరం హారి కృష్ణ మృతదేహాన్ని కంచర్ల గ్రామానికి తరలించి గురువారం రాత్రి వరకు అంత్యక్రియలు నిర్వహించడానికి వడ్డెర కులస్తులు ఏర్పాట్లు చేస్తున్నారు,

## పేదింటి ఆడబిడ్డకు పుస్తె మెట్టెల అందజేత



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఏప్రిల్ 4 (అక్షరం న్యూస్):**
ప్రముఖ సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజుల రెడ్డి పేద కుటుంబాలకు తనవంతు సహకారం అందిస్తూనే ఉన్నారు. గురువారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు గ్రామంలో పేద కుటుంబానికి చెందిన కరెల్లి కోమల, సాయిలు దంపతుల రెండవ కుమార్తె రమ్య పెళ్లికి పుస్తె మెట్టెలు అందజేసారు. గత కొన్ని సంవత్సరాల క్రితం సాయిలు చనిపోగా కోమల గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికురాలుగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తోంది. ఆర్థిక ఇబ్బందులు ఉన్న కుమార్తె రమ్య వివాహం చేయాలని నిశ్చయించింది. పేదింటి ఆడబిడ్డ పెళ్లి విషయం తెలుసుకున్న కర్ణకంటి మంజుల రెడ్డి తన వంతు సహకారం అందించాలని సంకల్పించారు. పెళ్లి కూతురు ఇంటికి యువజన నాయకుడు గజ్జల సురేష్ చేత పుస్తె మెట్టెలు, నూతన వస్త్రాలు పంపించారు. ఈ సందర్భంగా వధువు తల్లి వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదరి రవీందర్, చిదురాల స్వరూప, ఎదులాపురం తిరుపతి, గుడికందుల రాజు పాల్గొన్నారు.

# పువ్వాడ ఉదయ నగర్ సర్వే నెంబర్ 192 లో భూదందాలు

**..ఇందిరమ్మ ఇళ్లలో కూడా మాయ**
**2009లో జారీ చేసిన పట్టా ప్లాట్ నెంబర్ 253**
**..2017 లో ఇదే నెంబర్ తో మరో పట్టా జారీ**
**..జిల్లాలో జరిగిన భూ అక్రమాలపై నిజ నిర్ధారణ కమిటీని వేయాలి**




**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఏప్రిల్ 4/ అక్షరం న్యూస్:/**
గురువారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు మాట్లాడుతూ గత ప్రభుత్వం బీఆర్ఎస్ పాలనలో పువ్వాడ ఉదయ నగర్ 192 సర్వే నెంబర్ లో అనేక భూదందాలు కొనసాగిన విషయమై అనేక కథనాలు వెలుగు చూస్తున్నప్పటికీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వీటిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విస్మయాన్ని కలిగిస్తోందని దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ప్రతిష్టాత్మక పథకం ఇందిరమ్మ కింద జారీ చేసిన ఇళ్ల విషయంలో కూడా బీఆర్ఎస్ హయాంలో మాయ చేశారని ఆరోపించారు . ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హామీలు ఇచ్చిన విధంగా అనేక భూ అక్రమాలపై నిస్పక్షపాత విచారణ నిర్వహించి దోషులకు శిక్షిస్తామని ఆ భూములను స్వాధీనం చేసుకొని నిజమైన లబ్ధిదారులకు అందజేస్తామని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు . ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో ముఖ్యంగా జిల్లా కేంద్రం జిల్లా కేంద్రం చుట్టుపక్కల జరిగిన భూభాగోతంపై అనుకున్న విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులు వేగంగా కదలడం లేదనే విమర్శలు వస్తున్నాయని పేర్కొన్నారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అండదండలతో ఆయన పిఏ కిరణ్ అనేక విషయాలలో తల దూర్చి షాడో మంత్రిగా పేరుగాంచారని ఇలా అనేక ఆరోపణలు విమర్శలు ఉన్నప్పటికీ ప్రస్తుత మంత్రులు అధికారులు ఈ విషయంపై ఎలాంటి కార్యాచరణ చేపట్టారు. అనేది స్పష్టం చేయాలన్నారు. పీఏ కిరణ్ కన్ను సన లో పువ్వాడ ఉదయ నగర్ సర్పంచ్ రవి ఆయన సోదరుడు రాంబాబు పువ్వాడ ఉదయ్ నగర్ లో అనేక భూములను కబ్జా చేయడంతో పాటు వాటిని అమ్ముకొని నిజమైన పేద లబ్ధిదారులకు అన్యాయం చేశారని ఆరోపించారు. ఈ విషయమై అనేక పత్రికలలో ఎన్నో కథనాలు వచ్చినప్పటికీ అధికారులు వీటిపై దృష్టి సారించినట్లు కనిపించడం లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటికీ వీరి దందాలు పువ్వాడ ఉదయ నగర్ లో ఇంకా కొనసాగుతుండటం గర్హనీయమన్నారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో కూడా వీరి మాయ వీళ్ల అక్రమాలకు పరాకాష్ట అని దుయ్యబట్టారు. ఖమ్మం జిల్లాలో జరిగిన ఇటువంటి అనేక భూ అక్రమాలపై నిజాయితీగాన కమిటీ వేయాలని డాక్టర్ కె.వి. కృష్ణారావు డిమాండ్ చేశారు.2009లో తాడోజు నాగమణి భర్త వెంకటాచారి ప్లాట్ నెంబర్ ఏ 253 తో సర్వే నెంబర్ 192 లో ఇందిరమ్మ ఇళ్ల పట్టాను తీసుకున్నారు. కాగా ఇదే ఇంటి నెంబర్ తో 2017 లో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేరే వారి పేరును చేర్చారు. ఇక్కడ వారు నిర్మాణం కూడా సాగించారు. ఈ విషయమై అర్బన్ తాహసిల్దార్ పాటు ఎంపీడీవోలు ఆర్డీవోలు
సీ పీ జిల్లా కలెక్టర్ కు సైతం ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం దక్కలేదన్నారు. కొత్త ప్రభుత్వం కొత్త మంత్రుల హయాంలోనైనా తనకు న్యాయం జరుగుతుందని నమ్ముతున్నట్లు బాధితుడు తాడోజు వెంకటాచారి ప్రెస్ క్లబ్ లో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి బానోతు భద్రు నాయక్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ షేక్. నజీమా సావిత్రి మాత సైన్యం జిల్లా కన్వీనర్ ఉపేంద్రబాయి లు మాట్లాడుతూ ఈ భూ అక్ర మాల వెనుక అధికారుల పాత్ర పై కూడా విచారణ నిర్వహించి వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అమాయకంగా పట్టాలు పొందిన పేద వర్గాలకు అన్యాయం జరగకుండా వారూ నిరాశ్రయులు కాకుండా నిజమైన లబ్ధిదాలను గుర్తించి స్వాధీనం చేసుకుంటున్న ప్లాట్ల ను వారికి కేటాయించి న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఐక్యవేదిక కో కన్వీనర్ రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట లో బిజెపి నాయకులు డాక్టర్ చేన్నమనేని వికాస్....!



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఏప్రిల్ - 04 (అక్షరం న్యూస్):**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో ముదిరాజుల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టకు హాజరైన బిజెపి నాయకులు డాక్టర్ చేన్నమనేని వికాస్ మండల అధ్యక్షులు జక్కుల తిరుపతి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది డాక్టర్ వికాస్ మాట్లాడుతూ పెద్దమ్మతల్లి దీవెనలు ముదిరాజులతోపాటు గ్రామ మండల ప్రజలందరిపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలని వారు కోరడం జరిగింది ముదిరాజ్ సంఘం నాయకులు రాములు శ్రీనివాస్ ఇతర ముఖ్య నాయకులు అందరూ ఎంపీ ని కలిసి పెద్దమ్మ గుడికి సహాయం చేయాలని కోరగానే ఎంపీ బండి సంజయ్ గుడి సీసీ రోడ్డు నిమిత్తం 3 లక్షలు సాంక్షన్ చేసిన సందర్భంగా ఈ కుల సభ్యులందరి పక్షాన ఎంపి కి కృతజ్ఞతలు తెలియజేస్తూ రానున్న రోజుల్లో అమ్మవారు ఆశీస్సులు గ్రామ మండల ప్రజలందరిపై ఉంచి అందరు చల్లగా ఉండాలని చెప్పి కోరుతూ ఈ యొక్క కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు శ్రీను రాములు గ్రామ బిజెపి నాయకులు మల్యాల రాజు శ్రీధర్ బాబు సంతోష్ రెడ్డి మండల బిజెపి నాయకులు దానే తిరుపతి మంద రాజేందర్ స్థానిక నాయకులు పాల్గొనడం జరిగింది.

## చలి వెంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కాంత రావు




**మద్నూర్ /ఏప్రిల్ 04 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**
మద్నూర్ మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయం పాత బస్టాండ్ వద్ద చలి వెంద్రాన్ని జుక్కల్ ఎమ్మెల్యే తోటలక్ష్మి కాంత రావు ప్రారంభించడం జరిగింది. గురువారం రోజున ఎమ్మెల్యే కాంత రావు ద్వారా చలి వెంద్రాన్ని ప్రారంభించి ప్రజలకు, ప్రయాణికులకు దాహం తీర్చడం కొరకు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఎండలు తీవ్రవతారం కావడం తో ప్రజలు కూడా బయటకు రాకుండా ఇంట్లోనే అధిక శాతం ప్రజలు ఎండ నుండి బయటకు రాకుండా జాగ్రత్తలు పడుతున్నారు. పాత బస్టాండ్ వద్ద చలి వెంద్రాన్ని ప్రారంభించడం తో ప్రజలకు చల్లటి నీరు అందుబాటులోకి రావడం తో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే కాంత రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దారస్వార్ సాయిలు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంగమేశ్వర్, గడ్డం లక్ష్మణ్, పరమేష్ పటేల్, నాగేష్ పటేల్, జావీద్ పటేల్, కుషాల్, అశోక్ పటేల్ జాంషెడ్ వార్, కర్రేవార్ రాములు (మాజీ ఎంపీటీసి ), మోసిన్, హన్మంత్ గాలబేవార్ తదితరులు పాల్గొన్నారు.

## ఈద్గా మైదానాన్ని పరిశీలించిన మున్సిపల్ కమిషనర్.అన్వేష్....!



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఏప్రిల్ - 04 (అక్షరం న్యూస్):**
ముస్లిం ల ప్రధాన పండగ రంజాన్ ను పురస్కరించుకుని జరువుకునే రంజాన్ పండుగ నేపథ్యంలో వేములవాడ పట్టణంలోని ఈద్గా మైదానాన్ని గురువారం వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్ పరిశీలించారు. ఈద్గా ఆవరణలో గల ఖబ్రాస్తాన్ లో మున్సిపల్ సిబ్బంది తో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని చేపట్టరు. ఈ పనులను అయన పరిశీలించి, మైదానంలో, ఖబ్రాస్తాన్ లో చేపడుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలను పర్యవేక్షించారు. రంజాన్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేసేందుకు ఈద్గా మైదానంకు వచ్చే ముస్లిం లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్ పరంగా అన్ని ఏర్పాట్లను ఘనంగా చేస్తున్నామని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్, మసీద్ అధ్యక్షులు షేక్ ఇమామ్, ముస్లిం మత పెద్దలు షేక్ రియాజ్,సయ్యద్ ఆన్సర్,షేక్ ఇంతియాజ్, నాయకులు,షేక్ వాజిద్ ,ఇర్ఫాన్,మున్సిపల్ సిబ్బంది,

## క్రీడా రంగానికి బిరుదు రాజమల్లు సేవలు చిరస్మరణీయం.



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), ఏప్రిల్ 4, అక్షరం న్యూస్.**
మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు స్వర్గస్తులై రెండు నెలలు గడిచిన సంధర్బంగా జిల్లా స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముత్యాల రవీందర్ఖేలో ఇండియా ఖో ఖో కోచింగ్ క్యాంప్ క్రీడా కారులకు పండ్లు, వాటర్ బాటిల్స్, ఫ్రూట్ జ్యూస్ పంపిణి చేశారు.ఈ సందర్భంగా రవిందర్ మాట్లాడుతూ స్వర్గీయ బిరుదు రాజమల్లు సుల్తానాబాద్ పట్టణం లో నెహ్రు యూత్ క్లబ్ ఏర్పాటు చేసి క్రీడలను ప్రోత్సాహించారని, ఖో ఖో క్రీడ కారులను, అంతర్జాతీయ స్థాయిలో ఎదిగేందుకు ఏంతో కృషీ చేశారని, స్పోర్ట్స్ క్లబ్ కూడ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు.బిరుదు రాజమల్లు కృషీ కారణంగానే సుల్తానాబాద్ క్రీడా రంగంలో అత్యుత్తమ స్థానానికి ఎదిగిందని కొనియాడారు. మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు లెని లోటును తీర్చులేమని, క్రీడా రంఘాన్ని మరింత పటిష్ట పరిచి,దేశ, విదేశాల్లో సుల్తానాబాద్ పెరు మారు మ్రోగేలా క్రీడా కారులు రాణించాలని,అప్పుడే బిరుదు రాజమల్లు కు ఘనమైన నివాళి అర్పించిన వారవుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో క్రీడా కారులు, గెల్లు మధు, అమీర్ శెట్టి తిరుపతి, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులకు పట్టుబడ్డ పేకాట రాయుళ్లు.



**కరీంనగర్/సైదాపూర్,ఎప్రిల్04(అక్షరం న్యూస్):**
మండలంలోని వెన్నంపల్లి గ్రామంలో పేకాడుతున్న పేకటరాయుళ్లు పోలీసులకు పట్టుబడ్డట్లు ఎస్ జన్ను ఆరోగ్యం తెలిపారు.వారి వద్ద రూపాయలు మూడువేల ఒక వంద రూపాయలు దొరికినట్లు,వెన్నంపల్లి,అరేపల్లి గ్రామాలకు చెందిన వారని ఎస్ఐ తెలిపారు.ఇక్కడ పోలీసులు పాల్గొన్నారు.

## నిరుపేద పద్మశాలి వధువు వివాహం కి సహాయం చేసిన పద్మశాలి కుల సంఘంలు

**-సాంబారి కావ్య వివాహం రోజున ఆర్థిక సహాయం చేసిన పలు పద్మశాలి సంఘం నాయకులు**

**చొప్పదండి/ కరీంనగర్, ఏప్రిల్ 04 (అక్షరం న్యూస్ )**
కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల కేంద్రంలోని నిరుపేద పద్మశాలి కుటుంబానికి చెందిన సాంబారి కావ్య వివాహానికి జిల్లా పద్మశాలి సంఘం కరీంనగర్ వారు 18000 రూపాయలు ను,పట్టణ పద్మశాలి సంఘం కరీంనగర్ వారు 11000 రూపాయలు,పద్మశాలి సంక్షేమ వెల్ఫేర్ ట్రస్ట్ కరీంనగర్ వారు 8000 రూపాయలు ను,కోపా కరీంనగర్ లు 6000 రూపాయలు,నేత బజార్ కమిటీ కరీంనగర్ వారు 5000 రూపాయలు,మండల పద్మశాలి సంఘం చొప్పదండి 2500 రూపాయలు,రుద్ర సుదర్శన్ 3300 (50 కేజీల బియ్యం ), కొత్తపల్లి పద్మశాలి యువజన సంఘం వారు 3300 ( 50 కేజీల బియ్యం) అనుబంధ సంఘాలు, కుల బాందవుల ద్వారా వచ్చిన 31,210 రూపాయలు, అలాగే కుల బాంధవులు అందరూ కూడా వివిధ మొత్తం లో ఆర్థిక సహాయం అందచేసిన మొత్తం రూపాయలు 88310 రూపాయలు. నిరుపేద కావ్య వివాహం కి ఆర్థిక సహాయం చేసిన దాతలు అందరికీ కూడా పేరుపేరునా హృదయపూర్వక అభినందనలు, కృతజ్ఞతలు ను జిల్లా పద్మశాలి సంఘంప్రధాన కార్యదర్శి వొల్లాల కృష్ణహరి తెలియచేసారు.



## పెద్దకాల్వల నోబెల్ స్కూల్లో కరాటే బెల్ట్ గ్రేడింగ్



పెద్దపల్లి రూలర్ ఏప్రిల్ 4 అక్షరం న్యూస్

పెద్దపల్లి మండలం పెద్ద కాల్వల గ్రామంలోని నోబెల్ స్కూల్ లో కరాటే గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. దీనిలో 15 మంది విద్యార్థులకు ప్రతిభను పరీక్షించుటకు న్యాయమూర్తిగా అన్వర్ ఖాన్ పాల్గొన్నారు .ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పెద్దపల్లి ఎస్సై మల్లేశం చేతుల మీదుగా బెల్ట్ గ్రేడింగ్ బహుమతి ప్రదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో హెచ్ఎం ప్రణీత, రెస్పాండెంట్ జి కుమారస్వామి, టీచర్లు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులుగా కూకట్ల నాగరాజు నియామకం



సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), ఎప్రిల్ 4, అక్షరం న్యూస్.

సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులుగా కూకట్ల నాగరాజు ను

బిజెపి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి రెండవ సారి నియమించారు.ఈ సందర్భముగా కూకట్ల నాగరాజు మాట్లాడుతూ బిజెపి బూత్ స్థాయి నుండి కష్టపడి బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తాననీ అన్నారు.తన నియామకానికి సహకరించి, ప్రోత్సహించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శీలారాపు పర్వతాలు, అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్, బిజెపి రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు, కార్యకర్తలకు, కృతజ్ఞతలు తెలిపారు.

## చల్లని జ్యూస్ తాగి సేద తీర్చుకున్న ఎమ్మెల్యే కేటీఆర్





రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ ఏప్రిల్ 4 (అక్షరం న్యూస్): సిరిసిల్ల పట్టణం పాత బస్టాండ్ లో బిఆర్ఎస్ వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ది జ్యూస్ స్టాల్ కు మండుటెండల్లో వెళ్లిన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్యే కేటీఆర్ చల్లని జ్యూస్ తాగి సేద తీర్చుకున్నారు. అక్కడ ప్రజలతో విద్యార్థులతో కాసేపు సరదాగా ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయినపెల్లి వినోద్ కుమార్, సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చీటీ నర్సింగరావు, గూడూరు ప్రవీణ్, బొల్లి రామ్మోహన్, కంచర్ల రవి గౌడ్ దంపతులు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మార్వో దామోదర్...




మహబూబాబాద్/కేసముద్రం/ఏప్రిల్ 4/అక్షరం న్యూస్:-వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం దోహదపడుతుందని తాసిల్దార్ దామోదర్ అన్నారు.గురువారం నాడు కేసముద్రం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో కేసముద్రం స్టేషన్ మేజర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మార్వో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవిలో ఎండల తీవ్రత అధికంగా ఉందని,ప్రయాణికులు గ్రామ ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఆర్థిక స్తోమత కలిగిన దాతలు విరివిరిగా చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. సేవ కార్యక్రమాలు చేపట్టడంలో యువత ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఈవో చుక్కల అశోక్ కుమార్,ఏఎన్ఎం,ఆశా వర్కర్లు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

## కాంగ్రెస్ పార్టీ యువ నేతలకు నామినేటెడ్ పదవులు కేటాయించాలి..



యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు విద్యాసాగర్..

హుస్నాబాద్ /సిద్దిపేట ఏప్రిల్ 04(అక్షరం న్యూస్ )

కాంగ్రెస్ పార్టీ యువ నేతలకు నామినేటెడ్ పదవులు కేటాయించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను హుస్నాబాద్ పట్టణ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెన్నవేని విద్యాసాగర్ యాదవ్ కోరారు.హుస్నాబాద్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గెలుపులో క్రియాశీల పాత్ర పోషించిన యువజన కాంగ్రెస్ నాయకులకు నామినేటెడ్ పదవులు కేటాయించాలి అని అన్నారు.రానున్న లోక్ సభ ఎన్నికల్లో కూడా కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం అహర్నిశలు పనిచేస్తామని అన్నారు.గత 10 సంవత్సరాలగా పార్టీ కష్ట కాలంలో యువ నాయకులు పార్టీకి కంకణ బద్దులై పనిచేశారు అని గుర్తు చేశారు.

## కొణిజర్ల, కల్లూరు మండలాల్లో ప్రసాద్ రెడ్డి ఆశీర్వాదాలు..

**స్వగ్రామం నారాయణ పురంలో స్థానికులతో ముచ్చట..**



ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 4 (అక్షరంన్యూస్)

కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి గురువారం కొణిజర్ల, కల్లూరు మండలాల్లో పర్యటించారు. తనికెళ్ళలో తుప్పతి సత్యనారాయణ కుమారుడి , అమ్మపాలెం లో కిలారు మాధవరావు, పెద్ద మునగాల లో రామ లక్ష్మణ కుమారుడి వివాహ వేడుకలకు హాజరై..దీవించారు. అమ్మపాలెం లో గరిబ్ పాష నివాసానికి వెళ్లి..తేనీరు స్వీకరించారు. రంజాన్ ఉపవాస వివరాలు తెలుసుకున్నారు. కల్లూరు మండలం చంద్రుపట్ల , రాళ్ల బంజర గ్రామాల్లో కొత్త జంటలను ఆశీర్వదించారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. అనంతరం ప్రసాద్ రెడ్డి స్వగ్రామం నారాయణ పురం లో భీమిరెడ్డి సత్యనారాయణ రెడ్డి కుమారుడి వివాహ రిసెప్షన్ కు హాజరై దీవించారు. తమ నివాసానికి వెళ్లి..స్తానికులతో ముచ్చటించి..యోగ క్షేమాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## క్షతగాత్రులను పరామర్శించిన మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు...




మెదక్, బ్యూరో, హత్నూర, ఏప్రిల్, 04( అక్షరం న్యూస్):

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని చందాపూర్ ఎస్బీ ఆర్గానిక్ పరిశ్రమ లో రసాయనిక రియాక్టర్ పేలిన సంఘటన లో గాయాలపాలైన క్షత గాత్రులు సంగారెడ్డి లోని ఎంఎన్ఆర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మికులకు పరామర్శించిన మాజీ ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఎంపీ అభ్యర్థి ఎమ్మెల్సీ పి వెంకట్రామరెడ్డి తో కలిసి పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ

ప్రాణాలు కోల్పోయిన వరుసగా రియాక్టర్ లు పేలిన సంఘటన లు జరుగున్నా కార్మికుల ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నాయన్నారు కంపెనీ యాజమాన్యం లు పట్టించుకోవడం లేదన్నారుప్రమాదానికి కారణమైన కంపెనీ యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి ప్రతి ఒక సంవత్సరానికి ఒకసారి పొల్యూషన్ బోర్డ్ తనిఖీ నిర్వహించాలి బాధితుల కుటుంబాలకు అండగా ఉండి ఆర్థిక సాయం అందే వరకు అండగా ఉంటానని తెలిపారు.

## రైతులకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలి

**బిజెపి మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం**



కోహెడ/సిద్దిపేట,ఏప్రిల్ 4(అక్షరం న్యూస్)కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని బిజెపి మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం డిమాండ్ చేశారు. కోహెడలో రైతు దీక్షలో భాగంగా బిజెపి కోహెడ మండల అధ్యక్షుడు ఖమ్మం వేంకటేశం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో రైతులకు చెప్పిన హామీలు 2.లక్షల ఋణమాఫి, రైతులకు, కౌలు రైతులకు 15.వేల ఇందిరమ్మ రైతు భరోసా, భూమిలేని వ్యవసాయ కూలీలకు12.వేల భృతి, పంట కొనుగోలులో క్వింటాలు కు 500.రూ”ల బోనస్, కొనుగోలు సమయంలో ప్రతిఏటా తాలు తేమ తరుగు పేరుతో క్వింటాలు కు 4.నుండి 6.కిలోల రైతులు నష్టపోతున్నారు మిల్లర్లతో సంబంధం లేకుండా వడ్లను ప్రభుత్వమే కొనుగోలు చేస్తామని చెప్పారు అది అమలు చేయాలని, పంట నష్టపోయిన వారికి పంటనష్టపరిహారం చెల్లించాలని, ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయ పంటలకు అనుసంధానం చేయాలి, కొత్తసాగు విధానంతో పాటుగా పంటల సమగ్ర ప్రణాలికను విడుదల చేసి రైతు కమిషన్ ఏర్పాటు చేస్తానని చెప్పారు కాబట్టి అవి అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ రైతుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వంను డిమాండ్ చేస్తూ కోరుతున్నామన్నారు రైతు సమస్యల కోసం,ప్రజా సమస్యలకోసం అనునిత్యం ఎవరు పోరాడుతున్నారో ఏ పార్టీ ప్రశ్నిస్తుందో ప్రజలు రైతులు గుర్తుపెట్టుకొని ప్రజలకోసం పనిచేసేవారిని ఆశీర్వదించి దివించాలని విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో పిల్లి నర్సయ్య గౌడ్, జాలిగం రమేష్, రామంచ రాంచంద్రరెడ్డి, కంది సత్యనారాయణ రెడ్డి, గుగ్గిళ్ల శ్రీనివాస్, బండ జగన్ యాదవ్, మ్యాకాల రజినీకాంత్ రెడ్డి, గాజుల వేంకటేశ్వర్లు, పెర్యాల సాగర్ రావు, కందుకూరి రాములు, ముంజ సాగర్ గౌడ్, పొన్నాల సాగర్, అన్నాడి మధుసూదన్ రెడ్డి, విశ్వనాథం రాజయ్య, పొన్నాల శ్రీనివాస్, గుంటిపల్లి సుధాకర్, తదితరులున్నారు.

## మున్సిపాలిటీ కార్మికులకు ఓ ఆర్ యస్ ప్యాకెట్లు పంపిణీ చేసిన కమిషనర్ వేణు..



ఖమ్మం/ వైరా ఏప్రిల్ 4 (అక్షరంన్యూస్)

వైరా మున్సిపాలిటీలో మున్సిపాలిటీ కార్మికులకు కమిషనర్ వేణు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ వేణు మాట్లాడుతూ వడదెబ్బ నివారణకు ఓఆర్ఎస్ తాగడం ఎంతో మంచిదని ,ఎండ తీవ్రతను తట్టుకునే విధంగా కార్మికులకు ముందస్తు జాగ్రత్తగా జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది అని వేణు తెలిపారు .పారిశుద్ధ కార్మికులు మరియు ఇతర కార్మికులు ఎక్కడైనా పని చేసేటప్పుడు ఎండ వల్ల ఏమని ఇబ్బంది కలిగిన వెంటనే పక్కకు కూర్చొని ఆఫీస్ వద్దకు రావాలని ఆయన సూచించారు . ఎండల మండుతున్న నేపథ్యంలో ఆరోగ్యాల పట్ల జాగ్రత్త తీసుకోవాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో పలువురు మున్సిపాలిటీ వార్డు అధికారులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన తరాల వీరేష్ యాదవ్...



మహబూబాబాద్/కేసముద్రం/ఏప్రిల్ 4/అక్షరం న్యూస్:-కేసముద్రం స్టేషన్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని బిడి తండాకు చెందిన బానోత్ జలపతి కుమార్తె వివాహానికి మండల కాంగ్రెస్ యువజన నాయకులు తరాల వీరేష్ యాదవ్ గురువారం నాడు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన నూతన వధవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టౌన్ మహిళ అధ్యక్షురాలు ప్రభు రాణి,బానోత్ దేవేందర్,దుష్యంత్ తదితరులు పాల్గొన్నారు...

## పువ్వాడ ఉదయ నగర్ సర్వే నెంబర్ 192లో భూదందాలు..

- ఇందిరమ్మ ఇళ్లలో కూడా మాయ..
- 2009లో జారీ చేసిన పట్టా , ప్లాట్ నెంబర్ 253..
- 2017 లో ఇదే నెంబర్ తో మరో పట్టా జారీ..
- జిల్లాలో జరిగిన భూ అక్రమాలపై నిజ నిర్ధారణ కమిటీని వేయాలి.. కె.వి కృష్ణారావు




ఖమ్మం /తల్లాడ ఏప్రిల్ 4 (అక్షరంన్యూస్)

గురువారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఉద్యమకారుల

ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు మాట్లాడుతూ గత ప్రభుత్వం బీఆర్ఎస్ పాలనలో పువ్వాడ ఉదయ నగర్ 192 సర్వే నెంబర్ లో అనేక భూదందాలు కొనసాగిన విషయమై అనేక కథనాలు వెలుగు చూస్తున్నప్పటికీ , ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వీటిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విస్మయాన్ని కలిగిస్తోందని , దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ప్రతిష్టాత్మక పథకం ఇందిరమ్మ కింద జారీ చేసిన ఇళ్ల విషయంలో కూడా బీఆర్ఎస్ హయాంలో మాయ చేశారని ఆరోపించారు . ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హామీలు ఇచ్చిన విధంగా అనేక భూ అక్రమాలపై నిష్పక్షపాత విచారణ నిర్వహించి , దోషులకు శిక్షిస్తామని , ఆ భూములను స్వాధీనం చేసుకొని , నిజమైన లబ్ధిదారులకు అందజేస్తామని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు . ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో ముఖ్యంగా జిల్లా కేంద్రం , జిల్లా కేంద్రం చుట్టుపక్కల జరిగిన భూభాగోతంపై అనుకున్న విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం , అధికారులు వేగంగా కదలడం లేదనే విమర్శలు వస్తున్నాయని పేర్కొన్నారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అండదండలతో ఆయన పిఏ కిరణ్ అనేక విషయాలలో తల దూర్చి , షాడో మంత్రిగా పేరుగాంచారని , ఇలా అనేక ఆరోపణలు, విమర్శలు ఉన్నప్పటికీ ప్రస్తుత మంత్రులు అధికారులు ఈ విషయంపై ఎలాంటి కార్యాచరణ చేపట్టారు ? అనేది స్పష్టం చేయాలన్నారు. పీఏ కిరణ్ కన్ను సన లో పువ్వాడ ఉదయ నగర్ సర్పంచ్ రవి , ఆయన సోదరుడు రాంబాబు పువ్వాడ ఉదయ్ నగర్ లో అనేక భూములను కబ్జా చేయడంతో పాటు వాటిని అమ్ముకొని , నిజమైన పేద లబ్ధిదారులకు అన్యాయం చేశారని ఆరోపించారు. ఈ విషయమై అనేక పత్రికలలో ఎన్నో కథనాలు వచ్చినప్పటికీ అధికారులు వీటిపై దృష్టి సారించినట్లు కనిపించడం లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటికీ వీరి దందాలు పువ్వాడ ఉదయ నగర్ లో ఇంకా కొనసాగుతుండటం గర్హనీయమన్నారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో కూడా వీరి మాయ , వీళ్ల అక్రమాలకు పరాకాష్ట అని దుయ్యబట్టారు. ఖమ్మం జిల్లాలో జరిగిన ఇటువంటి అనేక భూ అక్రమాలపై నిజాయితీగాన కమిటీ వేయాలని డాక్టర్ కె.వి. కృష్ణారావు డిమాండ్ చేశారు.2009లో తాడోజు నాగమణి (భర్త వెంకటాచారి) ప్లాట్ నెంబర్ ఏ / 253 తో , సర్వే నెంబర్ 192 లో ఇందిరమ్మ ఇళ్ల పట్టాను తీసుకున్నారు. కాగా , ఇదే ఇంటి నెంబర్ తో 2017 లో అనగా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేరే వారి పేరును చేర్చారు. ఇక్కడ వారు నిర్మాణం కూడా సాగించారు. ఈ విషయమై అర్బన్ తాసిల్దార్ తో పాటు ఎంపీడీవోలు , ఆర్డీవోలు , సీ పీ, జిల్లా కలెక్టర్ కు సైతం ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం దక్కలేదన్నారు. కొత్త ప్రభుత్వం కొత్త మంత్రుల హయాంలోనైనా తనకు న్యాయం జరుగుతుందని నమ్ముతున్నట్లు బాధితుడు తాడోజు వెంకటాచారి ప్రెస్ క్లబ్ లో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి బానోతు భద్రు నాయక్ , ఎస్సీ, ఎస్టీ ,బీసీ , మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ షేక్. నజీమా , సావిత్రి మాత సైన్యం జిల్లా కన్వీనర్ ఉపేంద్రబాయి లు మాట్లాడుతూ ఈ భూ అక్ర మాల వెనుక అధికారుల పాత్ర పై కూడా విచారణ నిర్వహించి , వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అమాయకంగా పట్టాలు పొందిన పేద వర్గాలకు అన్యాయం జరగకుండా , వారూ నిరాశ్రయులు కాకుండా నిజమైన లబ్ధిదాలను గుర్తించి , స్వాధీనం చేసుకుంటున్న ప్లాట్ల ను వారికి కేటాయించి , న్యాయం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ఐక్యవేదిక కో - కన్వీనర్ రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.


## పొంగులేటి ప్రసాద్ రెడ్డి ముమ్మర పర్యటన...



ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 4 (అక్షరంన్యూస్)

ఖమ్మం/ రూరల్/తిరుమలాయపాలెం:కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి గురువారం ముమ్మరంగా పర్యటించారు. ఖమ్మం జూబ్లీక్లబ్ ఫంక్షన్ హాల్ లో వేమి శెట్టి నరేష్ కుమార్తె ఓణీ అలంకరణ వేడుకకు హాజరై దీవించారు. జిల్లా కోర్టు సమీపంలో కార్పొరేటర్ సరిపూడి సతీష్, అల్లీ పురంలో రావూరి సైదుబాబు నూతన గృహప్రవేశాలకు ప్రసాద్ రెడ్డి హాజరై.. శుభాకాంక్షలు తెలిపారు. అల్లీపురంలోనే మధ్యాహ్న భోజనం చేశారు. తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన సాయి మదీన పెట్రోల్ బంకును ప్రాంభించారు. ఖమ్మం రూరల్ మండలం బారుగూడెం లో కంట మహేశ్వరాలయంలో యంత్ర విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. గోళ్లపాడు లో కూడా స్వామివారి విగ్రహ ప్రతిష్ట వేడుకకు హాజరయ్యారు. ఇంకా గూడూరు పాడు, జాన్ బాధ్ తండా ల్లో వివాహ వేడుకలకు హాజరై.. నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న జడ్పీటీసీలు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఏప్రిల్ 4:

భారత రాష్ట్ర సమితికి చెందిన జనగామ జిల్లాలింగాల ఘ ణపుర%శీ%, రఘునాథపల్లి జడ్పిటిసి సభ్యులు గుడి వంశీధర్ రెడ్డి, బొల్లం అజయ్ (మణికంఠ )గురువారం మధ్యాహ్నం హైదరాబాదులో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరడంతో వారికి ముఖ్యమంత్రి కండువా కప్పి ఆహ్వానించారు ఈ సందర్భంగా కడియం శ్రీహరి నాయకత్వంలో పార్లమెంట్ ఎన్నికల్లో కడియం కావ్య గెలుపు కోసం కష్టపడి పని చేస్తానని ఆయన తెలిపారు కాంగ్రెస్ పార్టీ కంచుకోటైన ఉమ్మడి వరంగల్ జిల్లాలో మళ్లీ పూర్వ వైభవం తెచ్చేందుకు తాను కృషి చేస్తానన్నారు,రఘునాథపల్లి మండలానికి చెందిన బొల్లం అజయ్( మణికంఠ ) జడ్పిటిసిగా,అదేవిధంగామండలంలో ని మాదారం గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ, ప్రస్తుతం లింగాల గణపురం, జడ్పిటిసిగా గుడి వంశీధర్ రెడ్డికొనసాగుతున్నారు, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వరంగల్ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపా రు

## విధేయతతో పనిచేసిన ప్రతి కార్యకర్తను కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుంది..ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



వరంగల్ జిల్లా /నర్సంపేట డివిజన్/ ఏప్రిల్ 4 అక్షరం న్యూస్/

పార్టీలో నిజాయితీగా పనిచేసిన ప్రతి కార్యకర్తను కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుందని,తన విశ్వసనియతతో తక్కళ్లపల్లి రవీందర్ రావుకు తగిన గుర్తింపు లభించిందని నర్సంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు.నర్సంపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధిగా నియమితులైన తక్కళ్లపల్లి రవీందర్ రావు కి నేడు మహిళా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సన్మానంలి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నర్సంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రవీందర్ రావు ని శాలువాతో సత్కరించి దీవించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ పార్టీకి విధేయతతో పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికీ రెప్పలా కాపాడుకుంటానని, మీ విశ్వసనీయతే మీకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తుందని, ప్రతి ఒక్క నాయకుడు నిష్పక్షపాత ధోరణితో ముందుకు సాగాలని సూచించారు.తదనంతరం మహిళా కాంగ్రెస్ కమిటీ బాధ్యులు వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా నియమితులైన రవీందర్ రావు ని సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# స్వేచ్ఛాయుత, న్యాయబద్ధ, ప్రశాంత వాతావరణంలో ప్రలోభాలకు తావులేని ఎన్నికల నిర్వహణకు కృషిచేయాలి...

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్**




ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 4 (అక్షరంన్యూస్)

స్వేచ్ఛాయుత, న్యాయబద్ధ, ప్రశాంత వాతావరణంలో ప్రలోభాలకు తావులేని ఎన్నికల నిర్వహణకు కృషిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. గురువారం ఆంధ్రప్రదేశ్ ఎన్టీఆర్ జిల్లా తిరువూరు, రాజుపేట శ్రీరస్తు కన్వెన్షన్ సెంటర్‌లో తెలంగాణ ఖమ్మం జిల్లా, ఆంధ్రప్రదేశ్ ఎన్టీఆర్ జిల్లాల అంతర్రాష్ట్ర సరిహద్దుల సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రెండు జిల్లాల కలెక్టర్లు వి.పి. గౌతమ్, ఎస్. డిల్లీరావు, ఎన్‌టీఆర్ జిల్లా సీపీ కాంతిరాణా టాటా, ఖమ్మం జిల్లా సీపీ సునీల్ దత్‌తో పాటు సరిహద్దు నియోజకవర్గాల రెవెన్యూ, పోలీస్, ఎక్సైజ్, రవాణా, ఐటీ, కమర్షియల్ ట్యాక్స్, జీఎస్‌టీ, అటవీ, బ్యాంకింగ్ తదితర శాఖల నోడల్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, అంతర్రాష్ట్ర సరిహద్దు వెంబడి ప్రత్యేక చెక్‌పోస్ట్‌లతో నిఘాను పటిష్టం చేసినట్లు తెలిపారు. ఆంధ్రా, తెలంగాణ సరిహద్దు వెంబడి నగదు, మద్యం, గంజాయి, విలువైన వస్తువులు తదితరాల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసే విషయంలో ఇప్పటికే తీసుకున్న చర్యలు, కొనసాగించాల్సిన చర్యలు, రెండు జిల్లాల మధ్య సమన్వయం, సహకారంపై చర్చించారు. ఈసీఐ ఎథికల్ ఓటింగ్‌తో పాటు ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేందుకు స్వేచ్ఛాయుత వాతావరణాన్ని కల్పించేందుకు అత్యంత ప్రాధాన్యమిస్తున్న నేపథ్యంలో ఆ దిశగా కృషిచేస్తున్నట్లు తెలిపారు. ప్రలోభాలకు తావులేని వాతావరణంలో ఎన్నికలను ప్రజాస్వామ్య స్ఫూర్తితో నిర్వహించేందుకు ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్‌టీఆర్, ఖమ్మం జిల్లాల సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగిందని వెల్లడించారు. రెండు జిల్లాల డీఈవో, సీపీలతో పాటు వివిధ విభాగాల నోడల్ అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. సిటిజన్ ఫ్రెండ్లీగా ఎన్‌ఫోర్స్‌మెంటు విభాగాలు కార్యకలాపాలు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. గతేడాది తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎన్‌టీఆర్ జిల్లా నుంచి అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టులను ఏర్పాటు చేయడం, సమాచార మార్పిడి, డ్రై డే, ఎన్‌ఫోర్స్‌మెంటు తదితరాల్లో మంచి సహకారం లభించిందని, ఇదే రకమైన సహకారాన్ని ఈ ఎన్నికల సమయంలో ఎన్‌టీఆర్ జిల్లాకు అందించడం జరుగుతుందని తెలిపారు. రెండు జిల్లాల మధ్య పరస్పర సహకారానికి ఈ సమావేశం మంచి వేదిక అని ఆయన అన్నారు. రెండు రాష్ట్రాల్లో ఓటుహక్కు కలిగిన వారు ఉన్నట్లు, పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని, ఇండిబుల్ ఇంక్ పెట్టగానే, తుడుచుకోకుండా చూడాలని అన్నారు. ఏఎస్డి జాబితాను గమనించాలని, ఓటును బదిలీకి ఈ నెల 14 వరకు సమయమున్నట్లు, దీనిపట్ల అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.

సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావు మాట్లాడుతూ, రాజుపేట అష్టలక్ష్మీ టెంపుల్ చెక్‌పోస్టు, గంపలగూడెం రాజవరం చెక్‌పోస్టు, నూతిపాడు చెక్‌పోస్టులతో పాటు అటువైపు ముత్తగూడెం, ఖాజీపురం చెక్‌పోస్టుల వద్ద నిఘాను కట్టుదిట్టం చేసినట్లు వివరించారు. పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు ఎదురయ్యే సవాళ్లను రెండు జిల్లాల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎదుర్కోనున్నట్లు తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్ బృందాలు (ఎఫ్ఎస్‌టీ), స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు (ఎస్ఎస్‌టీ) క్రియాశీలంగా పనిచేస్తున్నాయని, రెండు జిల్లాల ఉన్నతాధికారులు, నోడల్ అధికారులు ఇదేవిధమైన సహకారాన్ని ఎన్నికలు ముగిసేవరకు కొనసాగించనున్నట్లు తెలిపారు. జిల్లాకు మంచి సహాయ సహకారాలు అందిస్తున్న ఖమ్మం జిల్లా అధికారులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ డిల్లీరావు పేర్కొన్నారు. సమావేశంలో విజయవాడ పోలీస్ కమిషనర్ కాంతిరాణా టాటా మాట్లాడుతూ, సరిహద్దు గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. డబ్బు, మద్యం వంటి వాటి అక్రమ రవాణాను అడ్డుకునేందుకు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నిలువరించేందుకు ఖమ్మం జిల్లా అధికారుల సహాయ సహకారాలతో సరిహద్దు గ్రామాలపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. పోలీస్, రెవెన్యూ, ఎక్సైజ్, అటవీ, బ్యాంకింగ్ తదితర ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాల మధ్య సమన్వయానికి ప్రత్యేక సమాచార మార్పిడి ఏర్పాట్లు చేయడం జరిగిందని, ప్రస్తుతమున్న చెక్‌పోస్టుల వద్ద నిఘాతో పాటు వివిధ ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలను ముమ్మరం చేస్తున్నట్లు వెల్లడించారు. డబ్బు, మద్యంతో పాటు గంజాయి అక్రమ రవాణాను అడ్డుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అవసరం మేరకు అదనపు చెక్‌పోస్టులను ఏర్పాటు చేయనున్నామని, సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ల పరిధిలో ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నట్లు విజయవాడ సీపీ తెలిపారు. సమావేశంలో ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, ధన బలం, కండ బలం రహిత శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవడం జరుగుతోందని, సరిహద్దు వెంబడి నిఘా విషయంలో రెండు జిల్లాల మధ్య పటిష్ట సమన్వయం ఉన్నట్లు తెలిపారు. స్థానిక అధికారుల సహకారంతో అసాంఘిక శక్తులకు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. డబ్బు, మద్యం, గంజాయి వంటి అక్రమ రవాణాను నిలువరించేందుకు ప్రధాన రహదారులతో పాటు డొంక రూట్ల పైనా దృష్టి సారిస్తున్నట్లు ఖమ్మం సీపీ అన్నారు.

ఎన్‌టీఆర్ జిల్లాకు సహాయ సహకారాలు అందిస్తున్న ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, సీపీ సునీల్ దత్‌లను ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావు, సీపీ కాంతిరాణా టాటాలు సత్కరించారు. ఈ సమావేశంలో ఖమ్మం అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్, అడిషనల్ డీసీపీ ప్రసాద్‌రావు, రెండు జిల్లాల పోలీస్, రెవెన్యూ, ఎక్సైజ్, రవాణా, సహకార, బ్యాంకింగ్, ఐటి, జిఎస్టీ తదితర శాఖల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

బెజ్జంకి/సిద్దిపేట,ఏప్రిల్04(అక్షరం న్యూస్):

మండల పరిధిలోని గుగ్గిళ్ళ, బెజంకి క్రాసింగ్, దాచారం,లక్ష్మీపూర్, చిలాపూర్ గ్రామాలలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి లక్ష్మప్ప వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే వరి ధాన్యంను విక్రయించి మద్దతు ధరను పొందవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎపిఎమ్ నరసయ్య, వ్యవసాయ విస్తరణ అధికారులు సాయి శంకర్, రేణుక, శ్వేత, సీసీలు సారయ్య, తిరుపతి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యదర్శిగా లక్ష్మి

జనగామ జిల్లా/రఘునాథపల్లి./( అక్షర%శీ% న్యూస్) ఏప్రిల్ 4:.

జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా రఘునాథపల్లి మండల కేంద్రం చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు పోరెడ్డి లక్ష్మి నియమిస్తూ గురువారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో చేపడుతున్న సంక్షేమ పథకాలను గడపగడపకు వివరిస్తూ పార్టీని మరింత బలోపేతం చేస్తానని ఆమె తెలిపారు స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గం జిల్లా వ్యాప్తంగా నూతన కమిటీల ఏర్పాటుకు శ్రీకారం చుడతానని ఆమె వివరించారు ఈనెల 6న తుక్కుగూడ లో జరిగే బహిరంగ సభను విజయవంతం చేసేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిగా పని చేయాలని ఆమె పిలుపునిచ్చారు. తన నియమానికి సహకరించిన స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఇన్చార్జి సింగపురం ఇందిరా, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మాజీ జెడ్పిటిసి లింగాల జగదీశ్ చందర్ రెడ్డి,మహిళా జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిర, జిల్లా, మండల పార్టీ నాయకుల అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కావ్య గెలుపు కోసం మహిళలు నడుం బిగించాలని ఆమె కోరారు. పార్లమెంటు నియోజకవర్గం లో అత్యధికంగా మహిళల ఓట్లు ఉండడం పట్ల ఈసారి కచ్చితంగా కావ్య గెలుపు ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు.




## ఫిర్యాదులకు ఎప్పటికప్పుడు పరిష్కార చర్యలు చేపట్టాలి..

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్**

ఖమ్మం /తల్లాడ ఏప్రిల్ 4 (అక్షరంన్యూస్)

ఫిర్యాదులకు ఎప్పటికప్పుడు పరిష్కార చర్యలు చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం నూతన కలెక్టరేట్ లో నిర్వహించబడుచున్న ఎన్నికల కంట్రోల్ రూమ్ ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కంట్రోల్ రూమ్ కి వచ్చే ఫిర్యాదులు, చేపడుతున్న చర్యలను పరిశీలించారు. సి విజిల్ యాప్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వస్తున్న ఫిర్యాదులు, పరిష్కార వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏ ఏ సమస్యలపై ఫిర్యాదులు వస్తున్నది అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు సి విజిల్ యాప్ ద్వారా 30 ఫిర్యాదులు రాగా, పరిష్కరించినట్లు, 1950 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా 40 ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఎపిక్ కార్డులకు సంబంధించి 12, ఫారం-6 కు సంబంధించి 10, ఫారం-8 కు సంబంధించి 15, ఫారం-18 కు సంబంధించి 2, ఇతరాలు 1 ఉన్నట్లు వారు తెలిపారు. వచ్చిన ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారి ద్వారా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. చెక్ పోస్ట్, స్ట్రాంగ్ రూమ్ లపై నిఘా పెట్టాలన్నారు. చెక్ పోస్ట్ ల వద్ద ప్రభుత్వ వాహనాలు, పోలీస్, అంబులెన్స్, అభ్యర్థుల, రాజకీయ పార్టీ ప్రతినిధుల వాహనాలు తనిఖీ చేసేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, సిపిఓ ఏ. శ్రీనివాస్, అధికారులు తదితరులు ఉన్నారు.



# మీ ఆశీర్వాదంతో ఎంపిగా గెలుస్తా- వంశీ కృష్ణ





**ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 04 (అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోని కనగర్తి గ్రామంలో గ్రామదేవత%శ్రీ% లు భూలక్ష్మి మహాలక్ష్మి బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమంలో గురువారం పాల్గొన్న పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ కార్యక్రమానికి వచ్చిన వంశీకృష్ణకు ఘనంగా స్వాగతం పరికి శాలలతో సన్మానించిన ఉత్సవ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు ఈ సందర్భంగా గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ%శీ%లో కాకా వెంకటస్వామి కుటుంబానికి విడదీయలేని బంధం ఉందని ప్రతి గ్రామానికి వెళ్ళిన కాకా వెంకటస్వామిని మా తాత గారిని గుర్తు చేయడం చాలా సంతోషంగా ఉందని వారు చేసిన సేవలను ప్రజలు ఇంకా మర్చిపోలేదని మా తాత కాకా వెంకటస్వామి ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం సేవ చేసే భాగ్యం కల్పిస్తారని ఆశిస్తూ ప్రజలందరూ ఆయుఆరోగ్యాలతో , సుఖ సంతోషాలతో జీవించాలని గ్రామ దేవతలు చల్లగా చూడాలని అన్నారు అదేవిధంగా

పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం లో. కాక వెంకటస్వామి అభిమానుల ఆశీస్సులతో పెద్దపల్లి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని స్థానిక శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు నాయకత్వంలో ఈ నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీ ఓటు కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు అదేవిధంగా మండల ప్రజలు నాయకులు చాలా కృతనిచ్చేయంతో కష్టపడి పని చేస్తారని ఆశిస్తున్నామని వారికి ఎప్పుడూ అండగా ఉంటూప్రజలకు మంచి సేవ చేయాలని దృపదం తో రాజకీయాల్లోకి అడుగు పెట్టానని పార్లమెంట్ నియోజకవర్గం ప్రజల దీవెనలతో కాంగ్రెస్ అభ్యర్థిగా ముందుకు వచ్చానని ప్రజలందరూ తనకు ఓటు వేసి గెలిపించాల కోరారు.

ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజి ఛైర్మెన్ కాంగ్రెస్ నాయకుడు గుండేటి ఐలయ్య యాదవ్ , నాయకులు కోట సత్యనారాయణ రెడ్డి , చొప్పరి రాజయ్య , మహేందర్ రెడ్డి , జాగిరి కిషోర్ , కందుల సదాశివ్ , రమేష్ , కత్తెర రామకృష్ణ , చొప్పరి కుమార్ ,మచ్చ నర్సింగం , జగిరి అంజి ,కొడం శ్రీను తాల్ల పల్లి శ్రీను గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు


## బిర్రం వేంకటేశ్వరరావు కు ఎంపీ నామ, మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా, తాటి పరామర్శ..



**ఖమ్మం/తల్లాడ అశ్వారావుపేట ఏప్రిల్ 4 (అక్షరంన్యూస్)**

అశ్వారావుపేట మండల బీ.ఆర్.యస్ పార్టీ నాయకులు, టిఏసి మెంబెర్ బిర్రం వెంకటేశ్వరరావు ఇటీవల ముక్కుకు శాస్త్ర చికిత్స చేపించుకొని వినాయకపురం గ్రామం లోని వారి నివాసం లో విశ్రాంతి తీసుకుంటున్నారు కాగా గురువారం నాడు బిర్రం వేంకటేశ్వరరావు నివాసానికి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు , మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లులు వెళ్లి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని పరామర్శించారు. వారి వెంట ఎంపీపీ జల్లిపల్లి శ్రీరాం మూర్తి, దిశా కమిటి సభ్యులు గారపాటి సూర్యనారాయణ, నాయకులు చిన్నంశెట్టి నర్సింహ, లీలా ప్రసాద్, కాసాని చంద్ర మోహన్, ఉప్పల మురళి, బండ రాజు, చిరంజీవి, చల్లా లక్ష్మీ నరసయ్య, కాకా చంద్రం సహ పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

## వివాహ కార్యక్రమాలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన...డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 4 (అక్షరంన్యూస్)**

వివాహానికి సంబంధించి ముహూర్తాలు ఈనెల 28 తో ముగిసిన తర్వాత తిరిగి ఆగస్టు నెలలో మాత్రమే ముహూర్తాలు ఉండటం వలన వివాహ కార్యక్రమాలు ఇబ్బందిగా కొనసాగుతున్నాయి. దీనివలన రాజకీయ నాయకులు విరామం లేకుండా, సూర్యుని అధిక వేడిమిని సైతం తట్టుకుంటూ కార్యక్రమాలకు హాజరు కావలసి వస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ గురువారం ఉదయం నుండి సాయంత్రం వరకు 12 వివాహ కార్యక్రమాలలో పాల్గొని నూతన వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు.కామేపల్లి మండలం కెప్టెన్ బంజర గ్రామానికి చెందిన జర్పులా లాలు - పార్వతిల కూతురు అనిత, సురేష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం కొత్త తండా - ముత్యాలంపాడు గ్రామానికి చెందిన భూక్యా సోన,కేలి, ఇస్త్రారిల కూతురు డాక్టర్ అరుణ, డాక్టర్ సాగర్ ల వివాహం

టేకులపల్లి మండలం బేతంపూడి గ్రామానికి చెందిన బైకానీమాధవి - సర్వేష్( లేట్)ల కుమారుడు నరేష్ రమ్యల వివాహం,పండితాపురం గ్రామానికి చెందిన ఆంగోత్ రామకోటి - విజయల కూతురు మౌనిక, రమేష్ ల వివాహం, పండితాపురం గ్రామానికి చెందిన బానోత్ శంకర్ నాయక్ - విజయ ల కూతురు భావన, సాయిల వివాహం చింతకాని మండలం తిమ్మినేనిపాలెం గ్రామానికి చెందిన గోపి యాదవ్- అభినయల వివాహం, ఖమ్మం రూరల్ మండలం గూడూరు పాడు గ్రామానికి చెందిన అల్లిక నరసయ్య పద్మ ల కుమారుడు సాయి- త్రివేణిల వివాహాలకు మరియు ఖమ్మం నగరంలో, ఇల్లందు పట్టణంలో వివాహాల కార్యక్రమాలలో పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో అల్లిక నరసయ్య, అల్లిక వెంకటేశ్వర్లు, బానోతు నరసింహ నాయక్, భూక్య నాగేంద్రబాబు, పాటిబండ్ల ప్రసాద్, మేకల మల్లికార్జునరావు, పగడాల నాగేశ్వరరావు, మేకల సురేష్, సాయి, ఆంగోత్ రవి, జర్పుల లాలు, కేలోత్ సుక్య, బానోత్ రాంజీ తదితరులు పాల్గొన్నారు.

## రూరల్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్...!





**రాజన్న సిరిసిల్ల/ వేములవాడ, ఏప్రిల్ - 04 (అక్షరం న్యూస్):**

వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలతో పాటు పోలీస్ స్టేషన్లో పలు రికార్డులను పరిశీలించి,పోలీస్ స్టేషన్లో గల పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకొని త్వరితగతిన వాటిని పూర్తి చేయాలని,పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి నేరాలు జరుగుతున్నాయనే అంశాలను అడిగి తెలుసుకొని నేరాల నియాత్రణకు కృషి చేయాలన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా అధికారులు ,సిబ్బంది విధులు నిర్వహించాలని, బ్లూకోట్స్ ,పెట్రో కార్ సిబ్బంది 24 గంటలపాటు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ తమ తమ విధులు క్రమశిక్షణతో నిర్వహించాలని,విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకరవలన్నారు.రాబోయే లోక్ సభ ఎన్నికల సందర్భంగా ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా, ఎన్నికల సమయంలో సమస్యలును సృష్టించిన వారి పై పూర్తి నిఘా ఉంచాలన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని నేరస్తుల, రౌడీ షీటర్ల వివరాలు,స్టేషన్ పరిధిలో గల సమస్యాత్మక, సున్నితమైన పోలింగ్ కేంద్రాల వివరాలు తెలుసుకున్నారు.గతంలో ఎన్నికల సమయంలో గొడవలు చేసిన లేదా అల్లర్లను సృష్టించి, ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే వారిపై పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని,వారిని సంబంధిత అధికారుల ఎదుట బైండోవర్ చేయాలన్నారు.గ్రామ పోలీస్ అధికారులు, సిబ్బంది తరచు గ్రామాలు,సమస్యాత్మక గ్రామాలను పర్యటిస్తూ లా అండ్ ఆర్డర్ సమస్యలు, గొడవలు సృష్టంచే అవకాశం ఉన్న వారిపై దృష్టిసారించాలన్నారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాల్లో జిల్లా , కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్,రూట్ మార్చ్ లు నిర్వహించి ఓటర్ల కు భద్రతా భావాన్ని కలిగించాలన్నారు.ఎస్పీ వెంట డిఎస్పీ నాగేంద్రాచరి, సి.ఐ శ్రీనివాస్,ఎస్.ఐ మారుతి, సిబ్బంది ఉన్నారు.

## యాచకురాలు తన కుమారుని జన్మదినోత్సవానికి 1116/- అన్నదానానికి విరాళం...!





**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఏప్రిల్ - 04 (అక్షరం న్యూస్):**

వేములవాడ రాజన్న ఆలయం వద్ద యాచక వృత్తి చేసుకునే వంగల సుజాత అనే యాచకరాలు మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న నిత్య అన్నదానానికి స్ఫూర్తి చెంది హైదరాబాదులో ఉంటున్న తన కుమారుడైన ధర్మారెడ్డి జన్మదిన శుభ సందర్భంగా అతని పేర అన్నదానం చేయాలంటూ మై వేములవాడ చారిటబుల్ ట్రస్టుకు 1116/- రూపాయలు అందించడం స్ఫూర్తిదాయకం. నిజానికి రాజన్న దేవాలయం వద్ద యాచకురాలుగా ఉన్న ఈమె తన కుమారునిపై ఉన్న ప్రేమతో అన్నదానాన్ని నిర్వహించడానికి నిత్యం భక్తుల నుండి సేకరించిన రూపాయి రూపాయి జమచేస్తూ మిగతా వారికి అన్నదానం చేయాలనే సంకల్పంతో తన కుమారుని పేరున ట్రస్టు ద్వారా అన్నదానానికి సహకరించినందుకు వారికి వారి కుటుంబ సభ్యులకు ఆ రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఇలాగే ఎంతో మందికి స్ఫూర్తి కలిగి ఆడంబరాలకు ఖర్చు చేయకుండా, బీదలకు, అన్నార్తులకు నిర్వహించే అన్నదానం, వస్త్రదానం లాంటి కార్యక్రమాలకు ప్రోత్సాహం అందిస్తే ఎంతోమంది కడుపు నింపినవారం అవుతామని, ఇంకా ఎంతోమందికి ఆదర్శవంతంగా ఉండేలా ఆలోచన చేయాలని ట్రస్ట్ సభ్యులు కొరుతున్నారు.

## వడదెబ్బ నివారణకు ప్రత్యేక చర్యలు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఏప్రిల్ 4 :**

ఎండల తీవ్రత నేపథ్యంలో వడ దెబ్బ బారిన పడకుండాతీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని మండలంలోని కోమల్ల వైద్యాధికారి డాక్టర్ మదుకర్ యాదవ్ సిబ్బందికి సూచించారు. గురువారం పీహెచ్సీలో వైద్య సిబ్బంది, ఏఎన్ఎం, ఆశాలకు వడదెబ్బ నుంచి రక్షించాల్సిన విదానాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా డాక్టర్ మధుకర్ యాదవ్ మాట్లాడుతూ ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున వడదెబ్బ బారిన పడకుండా వదులుగా ఉండే కాటన్ దుస్తులు దరించాలని, తరుచూ నీరు తాగాలన్నారు. వడదెబ్బ నివారణకు ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులు అందుబాటులో ఉంచాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ నమ్రత, సీనారాణి, మోయిన్, ప్రభాకర్, ప్రమీల, జిలాని, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు జ్ఞాపకార్థంగా వాటర్ ఫ్రిడ్జ్ వితరణ.

**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా), ఎప్రిల్ 4, అక్షరం న్యూస్.**


మాజీ ఎమ్మెల్యే,స్వర్గీయ బిరుదు రాజమల్లు రెండో నెల కర్మ సందర్భాన్ని పురస్కరించుకొని వారి జ్ఞాపకార్థంగా బిరుదు కుటుంబ సభ్యులు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులు సౌకర్యార్థం వాటర్ ఫ్రిడ్జ్ ను అందించారు. అనంతరం ఆసుపత్రిలో ఉన్న రోగులకు బ్రెడ్డు, పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా బిరుదు రాజమల్లు తనయుడు సుల్తానాబాద్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమతా కృష్ణ మాట్లాడుతూ తన తండ్రి జ్ఞాపకార్థం ప్రభుత్వ ఆసుపత్రికి వాటర్ ఫ్రిడ్జ్ ను అందజేయడం,ఎండాకాలం దృష్ట్యా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల దాహార్తిని తీర్చడం కోసం వాటర్ ఫ్రిడ్జ్ ను ఎర్పాటు చేశామని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, తమ కుటుంబం కూడ తమ తండ్రి అడుగు జాడల్లోనే నడుస్తామని, తమ ఇంటి తలుపు ఎల్లవేళలా ప్రజా సేవ కై తెరిచే ఉంటాయని తెలిపారు.తన తండ్రి ఆశయ సాధన కొరకు నిరంతరం పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బిరుదు సతీమణి బిరుదు సుశీల, కూతుళ్లు అల్లులు ఖమ్మం అడిషనల్ ఎస్పీ రాయిళ్ళ సాయిబాబా స్వరూప, ఇంటలిజెన్స్ ఏసిపి శేరి గిరి ప్రసాద్ రత్న కుమారి, బిరుదు శ్రీనివాస్ శ్రీనిధి ,అనిల్ దీప్తి ,బిరుదు సంతోష్,, శ్రీవాణి విద్యా సంస్థల కరస్పాండెంట్ రేకులపల్లి సుష్మ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన గృహప్రవేశ కార్యక్రమాలకు హాజరైన ఎంపీ నామ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య

**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 4 (అక్షరంన్యూస్)**

గురువారం నాడు ఖమ్మం నగరం లో జరిగిన పలు శుభకార్యాలకు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు, బీ.ఆర్.యస్ లోక్ సభ పక్షనేత నామ నాగేశ్వరరావు హాజరయ్యారు. ముందుగా 11వ డివిజన్ కార్పొరేటర్ సరిపూడి రమాదేవి, సతీష్ కవిరాజ్ నగర్ లో నూతనంగా నిర్మించుకున్న గృహప్రవేశ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య తో కలసి పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం అల్లీపురం లో 15వ డివిజన్ కార్పొరేటర్ రావూరి కరుణ, సైదుబాబు నూతనంగా నిర్మించుకున్న గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై వారికి శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమాల్లో కిలారి రాంబాబు, బిక్కసాని జశ్వంత్, నాగేశ్వరరావు, సరిపూడి గోపి, చీకటి రాంబాబు, తాళ్ళూరి హరీశ్, రేగళ్ల కృష్ణప్రసాద్ తదితరులు ఉన్నారు



## షీ టీం పనితనానికి అరుదైన గౌరవం

**సిపి ఛాంబర్‌లోకాఫీ విత్ షి టీం మెంబర్స్**

**మౌనంగా ఉండొద్దు..ఫిర్యాదు చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటాం.**

**మహిళల రక్షణ కోసమే షీ టీంలు:**

**సీపీ రామగుండం ఎం శ్రీనివాస్ ఐపీఎస్ (ఐజి)**







**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఏప్రిల్ 4/అక్షరం న్యూస్:**

మహిళలు,యువతులు ఎలాంటి సమస్యలు ఉన్నా నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చునని, మహిళల రక్షణ కోసమే షీ టీమ్స్ పనిచేస్తున్నట్లు రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) తెలిపారు.

రామగుండం పోలీస్ కమీషనర్ ప్రధాన కార్యాలయం లో గురువారం రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి,మంచిర్యాల షీ టీంల సభ్యుల పని తనానికి గౌరవం గా సీపీ తన కార్యాలయం కూర్చోపెట్టి "కాఫీ విత్ షీ టీమ్స్ మెంబర్స్" ప్రోగ్రాం నిర్వహించి పని తీరు అభినదించి వారు మహిళల,విద్యార్థుల రక్షణ కోసం చేస్తున్న చర్యలు,అవగాహన కార్యక్రమాలు,భవిష్యత్తు లో మహిళల రక్షణ కి చేయవలసిన కార్యక్రమాలు పై సీపీ సమీక్ష సమావేశం నిర్వహించి వారితో మాట్లాడారు.మహిళలు,చిన్న పిల్లల రక్షణ విషయంలో రామగుండం కమీషనరేట్ పోలీస్ శాఖ పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.మహిళలు సామాజిక మాధ్యమాల విషయంలో జాగ్రత్త గా ఉండాలన్నారు. ఆకతాయిలు మహిళలను,విద్యార్థినిలను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళలు, యువతులు ఏలాంటి సమస్యలు ఉన్నా ఎవరూ మౌనం ఉండకుండా నేరుగా షీ టీమ్స్‌కు ఫిర్యాదు చేయాలి.డయల్ 100 లేదా రామగుండం పోలీస్ కమీషనరేట్ షీ టీమ్ వాట్సాప్ నంబర్ 6303923700 కు లేదా నేరుగా షీ టీమ్స్‌కు కూడా ఫిర్యాదు చేయవచ్చు.ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్,ట్విటర్ వేదికల మీదుగా కూడా ఫిర్యాదు చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటాం అని సీపీ తెలిపారు.

షీ టీం సభ్యులకు సీపీ ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించడం జరిగింది.

ఈ సంవత్సరం నుండి కమీషనరేట్ పరిధిలో 205 అవగాహనా సదస్సు లు, 690 హాట్ స్పాట్స్ విజిట్, ఈవ్ టిసింగ్ పాల్పడుతున్న 22 మంది ని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం జరిగింది.18 ఫిర్యాదులు రాగా 04 ఎఫ్ ఐ ఆర్ కేసులు,11 ఈ-పెట్టీ కేసులు నమోదు చేవామన్నారు.10వ తరగతి,ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులను ఇబ్బందిలకు గురి చేస్తున్న 22 మందిని రెడ్ హ్యాండెడ్గా పట్టుకొని వారి వద్ద నుండి 10 బైక్స్ స్వాధీనం చేసుకోవడం జరిగింది అందులో 13 మంది మైనర్లు ఉండగా వారి తల్లితండ్రులను పిలిపించి వారి సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు,పెద్దపెల్లి షీ టీం ఇన్చార్జి ఎస్ఐ రాజేంద్రప్రసాద్ మంచిర్యాల షీ టీం ఎస్ఐ హైమా, పెద్దపెల్లి మంచిర్యాల జిల్లాల షీ టీం సభ్యులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను కాంగ్రెస్ దగా చేసింది...

**ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు..**
**బీ.ఆర్.యస్ పార్టీని ఓడించి తప్పు**
**చేశామనే భావన ప్రజల్లో నుండి వినిపిస్తుంది..**
**ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు**
**చేసే వరుకు వదిలే సమస్యే లేదు..**
**బీ.ఆర్.యస్ పార్టీ ఎంపీ అభ్యర్థుల**
**గెలుపుతోనే రాష్ట్ర ప్రజలకు మేలు...**
**పార్లమెంట్ సమావేశాల్లో తెలంగాణ రాష్ట్ర హక్కుల కోసం పోరాడింది ఒక్క బీ.ఆర్.యస్ పార్టీ ఎంపీలే..**
**ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నేషనల్ హైవేస్ కోసం పోరాటం చేసి సాధించా,**
**జిల్లాలో ఉన్న ప్రతి నేషనల్ హైవే పై నా ముద్ర ఉంది..**
**రైతన్నలకు అండగా నిలిచిన ఏకైక నాయకుడు కేసీఆర్**
**కారు గుర్తు పై ఓటేసి పార్లమెంట్ ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించండి.**
**అశ్వారావుపేట లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం లో**
**ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు**
**పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు.**





ఖమ్మం/తల్లాడ అశ్వారావుపేట 4 ఏప్రిల్ (అక్షరంన్యూస్)

బీ.ఆర్.యస్ పార్టీ ఎంపీ అభ్యర్థుల గెలుపుతోనే తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మేలు జరుగుతుందని ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు తెలిపారు. గురువారం నాడు అశ్వారావుపేట లో మండల బీ.ఆర్.యస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో జరిగిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ లోక్ సభ సమావేశాల్లో తెలంగాణ ప్రజల హక్కుల కోసం పోరాటం చేసింది బీ.ఆర్.యస్ పార్టీ ఎంపీలే అన్నారు. రాష్ట్రం లో బీజేపీ, కాంగ్రెస్ నుండి గెలిచిన ఎంపీలు ఏ రోజు కూడా తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టుల కోసం పార్లమెంట్ లో మాట్లాడలేదని అలాంటి పార్టీలకు ఈ ఎన్నికల్లో ప్రజలు ఓటు తో తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ వాళ్లు చెప్పిన మాయ మాటలు, మోసపు మాటలు ప్రజలు నమ్మి ఏదో చేస్తారు అని కాంగ్రెస్ కి ప్రజలు ఓట్లు వేశారు గెలిచిన తరువాత ప్రజలను ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని విమర్శించారు. గత వారం రోజులు గా నేను ఉమ్మడి జిల్లాలో తిరుగుతున్న చాలా ప్రాంతాల్లో వరి ,మొక్క జొన్న పంటలు సాగునీరు అందక ఎండిపోయి రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారు అంతే కాకుండా కనీసం తాగడానికి కూడా నీరు లేని పరిస్థితి కొన్ని ప్రాంతాల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తం గా ఉందన్నారు. సుమారు గా 15 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. కాంగ్రెస్ వంద రోజుల పాలనలోనే రైతులు సహా అన్ని వర్గాల వారు ఇబ్బందులు పడే పరిస్థితి వచ్చిందన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని, తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందుండేది అన్నారు. తెలంగాణ రాష్ట్రం లో కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు భారత దేశం లోనే మరే రాష్ట్రం లో లేవన్నారు. బీ.ఆర్.యస్ ప్రభుత్వ పథకాలు ప్రతి గడపకు అందాయన్నారు. పార్లమెంట్ సాక్షిగా నేను కేంద్రాన్ని దేశం లో ఇంటింటికీ మంచినీరు ఇచ్చే రాష్ట్రం ఏది అని అడిగిన ప్రశ్నకు వారి తెలంగాణ రాష్ట్రం మాత్రమే ఇంటింటికి మంచి నీరు సరపరా చేస్తుందని తెలిపారని ఆది కేసీఆర్ వల్లే సాధ్యమైందన్నారు. అత్యధికంగా వరి ధాన్యం పండించిన రాష్ట్రం కూడా తెలంగాణ మాత్రమే అన్నారు. వ్యవసాయ రంగం లో పంట వేసిన దగ్గర నుండి పంట వచ్చే వరుకు ఏం కావాలో ఇచ్చి రైతన్నలకు అండగా నిలిచిన ఏకైక నాయకుడు కేసీఆర్ అన్నారు. అలానే బడుగు, బలహీన వర్గాల గురించి కూడా ఆలోచించి ఎన్నో సంక్షేమ పథకాలు అందించారని తెలిపారు. కేసీఆర్ పాలన పదేళ్ల లో మనం చేసిన అభివృద్ధి పనులు, ఇచ్చిన సంక్షేమ పథకాలను ప్రజలకు ఇంటింటికి పార్టీ నాయకులు వెళ్లి వివరించాలని, అలానే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తరువాత వారు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన విధానం ప్రజలకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. బీ.ఆర్.యస్ పార్టీని ఓడించి తప్పు చేశామనే భావన ప్రజల్లో వినిపిస్తుందని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గతం లో ఒక్క నేషనల్ హైవే కూడా ఉండేది కాదని నేను మొదటి సారి ఎంపీగా గెలిచిన తరువాత కేంద్రం పై పోరాడి జిల్లాలో ఉన్న రోడ్లను నేషనల్ హైవేలగా మార్చడం జరిగిందన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశం తో జిల్లాకు హైవే రోడ్లు కావాలని ,రైల్వే లైన్లు కావాలని కేంద్రం పై పోరాడి తీసుకురావడం జరిగిందని, అలానే భద్రాచలం నుండి కొవ్వూరు వరుకు రైల్వే లైన్ కోసం 120కి పైగా లేఖలు రాయడం తో పాటుగా కేంద్ర మంత్రులను కలసి మంజూరు చేపించడం జరిగిందని గుర్తు చేశారు. అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలు గత లోక్ సభ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ ఇచ్చారని మరోసారి ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ప్రజలను ఆయన కోరారు.

ఈ సమావేశం లో మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు, ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి, జడ్పిటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, వైస్ ఎంపీపీ ఫణీంద్ర, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి ప్రకాశరావు, జడ్పిటిసి ములకలపల్లి సున్నం నాగమణి, దిశ కమిటీ సభ్యులు గారపాటి సూర్యనారాయణ, వగ్గేల పూజ, బీఆర్ఎస్ పార్టీ కార్యదర్శి వెంకన్న బాబు, టౌన్ పార్టీ అధ్యక్షులు సంపూర్ణ, సీనియర్ నాయకులు రమణారావు, కాసాని చంద్రమోహన్, మాజీ సర్పంచ్ రాజశేఖర్, జ్యోష్టన, మాజీ జడ్పిటిసి అంకిత మల్లికార్జునరావు, మాజీ ఎంపీటీసీ మారుతి లలిత, మాజీ ఎంపీటీసీ వగ్గేల అనుసూర్య, చిప్పనపల్లి శ్రీను, సోమాని శ్రీను, మోహన్, ఆరేపల్లి గోవింద్, రమేష్, శివ, వెంకట్ సహ పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోడిఫైడ్ సైలెన్సర్లపై ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్..


**వింత శబ్దాలుష్యం కలిగించే 79 సైలెన్సర్లు తొలగింపు..**
**ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు..**



**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 4( అక్షరంన్యూస్)**

ద్విచక్ర వాహనాలకు మోడిఫైడ్ సైలెన్సర్లు అమర్చిన వారిపై ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఖమ్మం నగరంలో ఇటీవల కాలంలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో మోడిఫైడ్ సైలెన్సర్లతో నడిపే వాహనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. కొందరు యువత ద్విచక్ర వాహనాలకు సంబంధిత సంస్థ ఇచ్చిన సైలెన్సర్లను మార్పుచేసి.. అధిక శబ్దం వచ్చే వాటిని అమర్చుతున్నారని, దీని వల్ల విపరీతమైన ధ్వని కాలుష్యం ఏర్పడడంతో పాటు.. ప్రజలు భయభ్రంతులు కలిగేలా రోడ్లపై అకస్మాత్తుగా వింత శబ్దాలు చేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలు ఫిర్యాదు వస్తున్నాయని అన్నారు. మరి కొందరు వాహనాల హారన్లను సైతం అదే తరహాలో అమర్చుతున్నారని, అటువంటి వారి ఆట కట్టించేందుకు ట్రాఫిక్ పోలీసు దృష్టి సారించి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలకు సిద్ధమైందని అన్నారు. మోడిఫైడ్ సైలెన్సర్ల వరకూ తొలగించి ఒక్కో వాహనదారుడికి రూ.1,000 జరిమానా విధిస్తున్నామని, ఇకపై ధ్వని కాలుష్యాన్ని కల్గించే వాహనాన్ని సీజ్ చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ముందుగా సంబంధిత వాహనానికి ఉన్న మోడిఫైడ్ సైలన్సర్ను తొలగించి, జరిమానా వేసి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. తొలగించిన సైలెన్సర్ల స్థానంలో ఆ సంస్థ ఇచ్చిన పొగగొట్టాలని అమర్చాలని సూచిస్తున్నామని పెర్కొన్నారు. ఈ డ్రైవ్లు ఇంకా కొనసాగుతాయని నిబంధనలు అతిక్రమించి తరచూ ఇలాంటి చర్యలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని అన్నారు.అదేవిధంగా లైసెన్సు, నంబర్ ప్లేట్ నంబర్ సక్రమంగా లేని, నంబర్ ట్యాంపారింగ్ కలిగిన, నంబర్ తుడిపివేసిన వాహనాలను గుర్తించేందుకు తనిఖీలు చేస్తున్నామని పట్టుబడిన వాహనాలపై అయా పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సిఐ మోహన్ బాబు, ఎస్సై రవి, సాగర్ పాల్గొన్నారు.

## జిల్లాలో తుంబూరు దయాకర్ రెడ్డి పర్యటన..



**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 4 (అక్షరంన్యూస్)**

ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి జిల్లాలో గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా కొణిజర్ల మండలం తీగల బంజర, ఏన్కూర్ మండలం జన్నారం క్రాస్ రోడ్ లో జరిగిన వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పట్టు వస్త్రాలను కానుకగా అందజేశారు. అదేవిధంగా జూలూరుపాడు మండలం అనంతారం గ్రామంలో జరిగిన వీరాంజనేయ స్వామి దేవాలయ ప్రతిష్టా మహెూరీత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో దయాకర్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. అనంతరం కారేపల్లి మండలంలో జరిగిన పలు వివాహాది శుభకార్యక్రమాలకు హాజరయ్యారు.

# ఫైర్ సేఫ్టీ తనిఖీలు తప్పనిసరి.

**జనావాసాల మధ్య ఉన్న అపార్ట్మెంట్,గోడౌన్లు,స్టోర్స్ , ఇతర కమర్షియల్స్ పై తరచుగా అధికారులు తనిఖిలు నిర్వహించాలి.**
**పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.,**



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఏప్రిల్ 4/అక్షరం న్యూస్:
రామగుండం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో రామగుండం పోలీస్ కమిషనర్ సిఎం శ్రీనివాస్ ఐపీఎస్ (ఐజి) అధ్యక్షతన గురువారం రామగుండం కమిషనరేట్ పెద్దపల్లి మంచిర్యాల జిల్లా పరిధిలోని ఫైర్ శాఖ అధికారులు,సింగరేణి,ఎన్టీపీసీ,ఆర్ఎఫ్సిఎల్, వివిధ పరిశ్రమల ఫైర్ సేఫ్టీ అధికారులతో ఏదైనా అగ్ని ప్రమాదం జరగకుండా చూసుకోవాల్సిన ముందస్తు చర్యలు, జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.
ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమిషనర్ పరిధిలో ఉన్నటువంటి ఫైర్ స్టేషన్స్ సిబ్బంది వివరాలు,ప్రమాదం జరిగినప్పుడు సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తలు చర్యలు గురించి అధికారులు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఏదైనా అగ్ని ప్రమాదం గురించి సమాచారం తెలిసిన వెంటనే పరిధితో సంబంధం లేకుండా దగ్గర్లో ఉన్న ఫైర్ స్టేషన్ సిబ్బంది అధికారులు స్పందించాలి.ప్రమాదం జరిగిన దగ్గర్లో ఉన్న వాటర్ సోర్స్ గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలి.ప్రమాదం జరిగిన ప్రదేశం భౌతిక పరిస్థితులు తెలుసుకొని దానికి అనుకూలంగా సిద్ధం కావాలి అని సీపీ సూచించారు.భారీ,ఎత్తయిన భవనాలు,వ్యాపార,వాణిజ్య సముదాయాలు, హాస్పిటల్,పాఠశాలలు,అపార్ట్మెంట్లలో అగ్నిమాపక తనిఖీలు చేయాలనీ,మున్సిపల్,పోలీస్,ఫైర్,తదితర శాఖల అధికారులు సమయన్వంతో పనిచేస్తూ.. నిర్ణీత కాలంలో తనిఖీలు పూర్తిచేయాలని అధికారులకు సూచించారు.ముఖ్యంగా హాస్పిటల్,పాఠశాల భవనాలు,పెట్రోల్ బంకులు,గ్యాస్ గోదాములు, వాణిజ్య భవనాలు,ఎత్తయిన అపార్టుమెంట్లలో తప్పనిసరిగా తనిఖీలు చేపట్టాలని చెప్పారు.ప్రతి అపార్ట్మెంట్లో షాపులలో,ఇండ్లలో ఉన్న స్థలాలకు అనుగుణంగా ఫైర్ రెసిస్టెన్స్ పరికరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.ప్రజలకు భద్రత కల్పించడమే తమకు అత్యంత ముఖ్యమైన అంశమని, అందుకు అనుగుణంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఫైర్ సేఫ్టీ తనిఖీల్లో సహకరించని, నిబంధనలు పాటించని వ్యాపార,వాణిజ్య సంస్థలపై ప్రత్యేక చర్యలు తీసుకొనేందుకు సిద్ధంగా ఉన్నట్టు సిపి అన్నారు.కాంప్లెక్స్ భవనాల్లో సామర్థ్యానికి మించి వస్తువుల నిల్వ వల్ల అగ్ని ప్రమాదాల పెరిగే అవకాశం ఎక్కువ అన్నారు.కొన్ని భవనాల్లో నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్లలో షాపులు,ఇతర కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని,ప్రమాదకరమైన వస్తువులు నిల్వ చేస్తున్నారని కావున తనిఖీలు నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని సిపి అధికారులను ఆదేశించారు.వేసవికాలంలో వేడి వలన,నాణ్యతలేని వైర్స్ వాడడం వలన షార్ట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది అన్నారు.ప్రభుత్వ శాఖల సమన్వయంతో అప్రమత్తంగా ఉండి ప్రజల భద్రతకు కలిసి పని చేయాలన్నారు.
ఈ సమావేశంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు,గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్,మంచిర్యాల జిల్లా ఫైర్ ఆఫీసర్ అజయ్ కుమార్,మంచిర్యాల స్టేషన్ ఫైర్ ఆఫీసర్ దేవేందర్, బెల్లంపల్లి ఫైర్ స్టేషన్ ఆఫీసర్ అనిల్ కుమార్,ఎస్ టి పి పి జైపూర్ సేఫ్టీ ఆఫీసర్ సురేష్, రమేష్ కుమార్,శ్రవణ్ కుమార్,పెద్దపల్లి ఫైర్ స్టేషన్ ఆఫీసర్ శ్రీనివాస్,మంథిని ఫైర్ స్టేషన్ ఇన్చార్జ్ ఆఫీసర్ సదానందం,గోదావరిఖని ఫైర్ స్టేషన్ ఆఫీసర్ సత్యనారాయణ,బసంత్ నగర్ సిమెంట్ ఫ్యాక్టరీ సేఫ్టీ ఆఫీసర్ మల్లికార్జున్,బసంత్ నగర్ హెచ్ ఆర్ మేనేజర్ శ్యాంసుందర్,ఎన్టిపిసి సీనియర్ మేనేజర్ ఆదేష్ పాండే ఎన్టిపిసి సేఫ్టీ ఆఫీసర్ ఏవియన్ రెడ్డి,ఆర్ ఎఫ్ సి ఎల్ సేఫ్టీ ఇంచార్జ్ సత్యనారాయణ, ఆర్ ఎఫ్ సి ఎల్ సేఫ్టీ ఆఫీసర్ గోపాల్ కుమార్,సింగరేణి రెస్కి ఆఫీసర్ డిజిఎం బింగి మాధవరావు,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు ప్రేమ్ కుమార్ రమేష్ బాబులు పాల్గొన్నారు.

# తుక్కుగూడకు లక్షలాదిగా తరలిరావాలి

**అన్నీ శాఖలను అధ:పాతాళానికి తొక్కారు..**
**అప్పులను తీర్చుతూ సంక్షేమంను అందిస్తున్నాం**
**మీ నమ్మకాన్ని వమ్ముచేయకుండా పనిచేస్తాం.**
**దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తుంది..**
**ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 4 (అక్షరంన్యూస్)**

పది సంవత్సరాల కాలంలో రైతు రుణమాఫీ చేయకుండా బీఆర్ఎస్ వాళ్ళు ఇప్పుడు వచ్చి సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని రాష్ట్ర వ్యవసాయ. మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధజమెత్తారు. .గురువారం వీడియోస్ కాలనీలో ఉన్న తన క్యాంపు పక్కన షెడ్ లో నిర్వహించిన ఖమ్మం నియోజకవర్గ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అవినీతి, కబ్జాలతో, పోలీసులతో తిరిగి అధికారంలోకి వస్తామన్న దురుద్దేశ్యంతో అధికారమదంతో కార్యకర్తలను, ప్రజలను హింసించి, భయపెట్టారు. కానీ మీ శక్తిసామర్థ్యాల ముందు, పట్టుదల ముందు వారి ఆశలు పటాపంచలు అయ్యాయని అన్నారు. సోనియాగాంధీ ఇచ్చిన 6గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తున్నామని అన్నారు. వాళ్ళు చేసిన అప్పులు, దానికి వడ్డీలు కట్టడానికే సరిపోతుందని, అయినా హామీలను అమలు చేస్తున్నామని అన్నారు. మా 120 రోజుల పాలనను చూసిదేశమంతా తెలంగాణ వైపు చూస్తుందన్నారు. అందుకని మనం ఇచ్చిన గ్యారెంటీలనే దేశమంతా అమలు చేసేందుకు రాహుల్గాంధీ, ఖర్గే, ప్రియాంకాగాంధీలు శనివారం తుక్కుగూడలోని రాజీవ్ ప్రాంగణానికి వస్తున్నారని అన్నారు. మీరు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజలకు ఎటువంటి కష్టం రాకుండా పరిపాలనను అందిస్తామన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలను సరిదిద్దుకుంటూనే సంక్షేమపాలనను అందిస్తామన్నారు. అన్నీచోట్ల పంటలు కోతకు వచ్చాయని, ఖమ్మం జిల్లాలో నీరులేక పంట ఎక్కడా ఎండిపోలేదన్నారు. భూగర్భజలాలపైనే రైతులు ఆధారపడుతున్నారని ఒక్క సెకన్ కూడా కరెంట్ పోకుండా రోజుకు రూ.50కోట్లు ఖర్చుపెట్టి రాష్ట్రంలో కరెంట్ ఇస్తున్నామన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లకోసం బీఆర్ఎస్ వాళ్ళు నీళ్ళ రాజకీయం చేస్తున్నారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బుద్ధిచెపితే అది సరిపోలేదని, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీకి వస్తున్నారని మంత్రి ఎద్దేవ చేశారు. ఒక్క సీటు కూడా మీకు రానివ్వమని బీఆర్ఎస్ నేతలకు మంత్రి తుమ్మల సవాల్ విసిరారు. రాష్ట్ర వ్యవసాయ. మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ. తుక్కుగూడ జనజాతర సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలోజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గాప్రసాద్, గిడ్డంగుల సంస్థ చైర్మెన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జావీద్, జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాలు దొబ్బల సౌజన్య. . కార్పొరేటర్లు లకావత్ సైదులు, మలీదు వెంకటేశ్వర్లు, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, రాపర్తి శరత్, సాధు రమేష్రెడ్డి, మిక్కిలినేని నరేందర్, ముస్తఫా, మల్లీ జగన్. మల్లీ వెంకటేశ్వర్లు.గజ్జల లక్ష్మి. పాకాల పాటి విజయనిర్మల. లకావత్ సైదులు. ఆళ్ళ నిరీషారెడ్డి. మరియు కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# గ్రామదేవతల ఆశీస్సులు అందరిపై ఉండాలి ఎమ్మెల్యే విజయ రమణారావు

ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 04 (అక్షరం న్యూస్)
ఓదెల మండలంలోని కనగర్తి గ్రామంలో గ్రామదేవత%శ్రీ% లు భూలక్ష్మి మహాలక్ష్మి బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమంలో గురువారం పాల్గొన్న ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఈ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యేకు కు ఘనంగా స్వాగతం పరికి శాలలతో ఘనంగా సన్మానించిన ఉత్సవ కమిటీ సభ్యులు అనంతరం గ్రామ దేవతలు భూలక్ష్మి మహాలక్ష్మి బొడ్రాయి లకు ప్రత్యేక పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్నారుఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ గ్రామదేవతల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు ఐరారేకులతో ఉండాలని గ్రామ దేవతలు అందరిని చల్లగా చూడాలని అదేవిధంగా పాడిపంట పిల్లాపాప సుఖ సంతోషాలతో ఉండే విధంగా చూడాలని అన్నారు అదేవిధంగా బొడ్రాయి మహాలక్ష్మి భూలక్ష్మి పండగ చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని గ్రామం అంతా పెద్ద సందడిగా ఏర్పడి ప్రతి ఇల్లు బంధువులతో కలకలాడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి కాంగ్రెస్ నాయకుడు గుండేటి ఐలయ్య యాదవ్ , నాయకులు కోట సత్యనారాయణ రెడ్డి , చొప్పరి రాజయ్య , మహేందర్ రెడ్డి , జాగిరి కిషోర్ , కందుల సదాశివ్ , రమేష్ , కత్తెర రామకృష్ణ , చొప్పరి కుమార్ ,మచ్చ నర్సింగం , జగిరి అంజి ,కొడం శ్రీను తాల్ల పల్లి శ్రీను గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# నూతన వధూవరులను ఆశీర్వదించిన జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్



**కరీంనగర్/ చిగురుమామిడి/ ఏప్రిల్ 04,(అక్షరం న్యూస్)**

చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన భూపతి మల్లారెడ్డి- సునీతల కుమారుడు ప్రమోద్ రెడ్డి- సుచరితల వివాహ మహెూత్సవం కరీంనగర్లో అంగరంగ వైభవంగా జరిగినది. ఇట్టి వివాహ కార్యక్రమానికి జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు.వీరి వెంట డిసిసి ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్, జిల్లా అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ పోటు మల్లారెడ్డి, భూపతి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## వద్దిరాజు ప్రమాణస్వీకారం..

ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 4 (అక్షరంన్యూస్)



రాజ్యసభ సభ్యులుగా రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నికైన వద్దిరాజు రవిచంద్ర ప్రమాణస్వీకారం చేశారు.పార్లమెంట్ ప్రాంగణంలో గురువారం ఆయన చేత ఉప రాష్ట్రపతి,రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధనఖర్ ప్రమాణం చేయించారు.ఈ సందర్భంగా ఛైర్మన్ ధనఖర్,పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి పీయూష్ గోయల్, రాజ్యసభ సభ్యులు పలువురు రవిచంద్రకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## తీవ్రమైన ఉష్ణోగ్రతల వల్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-అయిజ ఎస్ఐ విజయ్ భాస్కర్**



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/ఏప్రిల్04/అక్షరం న్యూస్:** మండల పరిధిలో అయిజ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తీవ్ర ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని వడదెబ్బకు గురి కాకుండా అవసరమైన వారు మాత్రమే ఉదయం వచ్చి పనులు చేసుకుని వెళ్లాలని మధ్యాహ్నవేళలో బయటికి రాకూడదని తరచూ నీటిని, ఇళ్లలో పలుచని మజ్జిగ, నిమ్మరసం తయారు చేసుకొని తీసుకోవాలని అయిజ ఎస్ఐ విజయ్ భాస్కర్ తెలిపారు. ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు ఈ క్రింది విధంగా తెలపడం అయినది. ఎండలో బయటకు వచ్చినచో తలకు టోపీ లేదా టవల్ చుట్టుకొని, కళ్ళకు సన్ గ్లాసెస్ పెట్టుకోవాలని,బైక్ పై ప్రయాణించే వారు తప్పనిసరిగా హెల్మెట్ ఆదరించలని సూచించారు. సాధ్యమైనంత వరకు తెలుపు రంగు కాటన్ వస్త్రాలు ధరించాలని, మరియు దాహం వేయకపోయినా తరచూ నీళ్ళు త్రాగాలని, ఎండలో నుంచి వచ్చిన వెంటనే నీళ్లు నిమ్మరసం కొబ్బరి నీళ్లు తాగడం మంచిదని, వడదెబ్బ తగిలిన వారికి తల తిరగడం వాంతులు చెమట పట్టకపోవడం,శరీర ఉష్ణోగ్రత పెరగడం, వంటి లక్షణాలు ఉన్నవారు దగ్గర్లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో సంప్రదించాలని అన్నారు.

## ఐకేపీ ఆధ్వర్యంలో గ్రామాల్లో వరి దాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**-చొప్పదండి మండలం లోని పలు గ్రామాల్లో వరి దాన్యం కొనుగోలు**
**-కేంద్రాలను ప్రారంభించిన ఐకేపీ**



**చొప్పదండి /కరీంనగర్,ఏప్రిల్ 04(అక్షరం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం లోని మహిళ గ్రామైక్య సంఘాల ద్వారా నిర్వహించే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఐకేపీ ఆధ్వర్యంలో గురువారం రోజున ప్రారంభించారు.

**కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన గ్రామాలు..**

1. భూపాలపట్నం, 2. కొలిమికుంట, 3. కోనేరుపల్లి, 4. కాట్నపల్లి, 5. సాంబయ్య పల్లి, 6. దేశాయిపేట్, 7. గుమ్లపూర్, 8.రేవెల్లి,9.పెద్ద కుర్మపల్లి, 10.చిట్యాలపల్లి, 11.మంగళపల్లి గ్రామాలలో గురువారం రోజున వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినారు. కావున రైతులు తాము పండించిన వరి దాన్యాన్ని ఆయా ఐకేపీ కొనుగోలు కేంద్రాలకు తీసుకువెళ్లాలని ఐకేపీ ఏపీఎం నర్మద తెలిపారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి తిరు కళ్యాణ మహోత్సవానికి యూనియన్ బ్యాంక్ విరాళం



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /ఏప్రిల్ 04/ అక్షరం న్యూస్ :** శ్రీ సీతారామచంద్ర స్వామి వారి శ్రీరామనవమి తిరు కళ్యాణ మహోత్సవం సందర్భంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బుధవారం 50,000/- రూపాయల విరాళాన్ని అందజేశారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖమ్మం రీజనల్ హెడ్ హనుమంత రెడ్డి దేవస్థాన కార్య నిర్వహణ అధికారి ఎల్. రమాదేవికి 50వేల రూపాయల డీడీని అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భద్రాచలం శాఖ మేనేజర్ డి పృథ్వీరాజ్, దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్..



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 4/ అక్షరం న్యూస్ :** గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. భద్రాచలం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు వారి వివరాలను అడగటంతో వారు సరైన సమాధానం ఇవ్వలేదు. అనుమానంతో వారి లగేజీ బ్యాగును తనికీ చేయగా 4 కేజీల గంజాయి కనిపించింది.వెంటనే గంజాయితో పట్టుబడ్డ ఇక్కిరి భాస్కర్,పెరుమాండ్ల శ్రవణ్ కుమార్ లను పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. వీరిద్దరిది మోత్కూర్ గ్రామం అని, వీరిద్దరూ స్నేహితులు కాగా జల్సాలకు అలవాటు పడి వేరే వ్యక్తి సలహాతో గంజాయి తరలిస్తూడబ్బు సంపాదిద్దామని పట్టుబడినట్లు పోలీసులు తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ లక్ష రూపాయలు ఉంటుందని, గంజాయితో పాటు రెండు సెల్ ఫోన్ లనుస్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.

## శ్రీరామ గాయత్రి ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

**- ఆలయంపై సూర్య రథములో గల శ్రీగాయత్రీ దేవి అదిష్టాపన**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 4 /అక్షరం న్యూస్ :** పట్టణంలోని చర్ల రోడ్ రాజుపేట నందు గల శ్రీరామ గాయత్రి ఆలయాన్ని గురువారం భద్రాచలం శాసన సభ్యులు డా. తెల్లం వెంకట్రావు గురువారం సందర్శించారు. ఇటీవల ఆలయంపై సూర్య రథములో గల శ్రీగాయత్రీ దేవి అధీష్టించారు. అలాగే శిల్పకళ, యాగశాల, అన్నదాన వసతి హాలు నిర్మాణం తదితర పనులు చేపట్టేందుకు సంకల్పించారు. కాగా గురువారం సూర్యరథములో గల శ్రీగాయత్రీ దేవి అధీష్టించిన సందర్భంగా ఆలయంలో ఏర్పాటు చేసిన పూజాది కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. శ్రీగాయత్రోపాసకులు, ఆలయ అధ్యక్షులు ఎమ్. రామ బ్రహ్మాచారి ఎమ్మెల్యే తెల్లంను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ అమ్మవారి కృపాకటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో, అష్టశ్వర్యాలతో ఉండాలని ఆకాక్షించారు. అనంతరం ఆలయ అధ్యక్షులు రామ బ్రహ్మాచారి మాట్లాడుతూ ఆలయంలో చేపట్టనున్న శిల్పకళ, యాగశాల, అన్నదాన వసతి హాలు నిర్మాణం తదితర పనులకు భక్తులు విరాళాలు అందించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ప్రారంభించారు. పలువురు భక్తులు అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉపాధ్యక్షులు పూనెం వీరభద్రం, సెక్రటరీ కడియం శ్రీను, జాయింట్ సెక్రటరీ గోవర్ధన వెంకటేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ మామిడి వీరభద్రంతో పాటు ప్రముఖ పురోహితులు కాకరాల శర్మ తదితరులు పాల్గొన్నారు.

# కేటిపిఎస్ పాత ప్లాంట్ కూల్చివేత టెండర్లపై సమగ్ర విచారణ జరిపించాలి

**- 100 కోట్లకు పైగా జరిగిన భారీ కుంభకోణంలో అధికారుల పాత్ర పై ఏసిబి విచారణ జరిపించాలి**
**- నిభందనలు పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలి బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి : యెర్రా కామేష్**



**భద్రాద్రి జిల్లా /పాల్వంచ/ ఏప్రిల్.04/ అక్షరం న్యూస్ :** పాల్వంచ కేటీపీఎస్ లోని పాత ప్లాంట్ కూల్చివేత పనుల టెండర్లు పై సమగ్ర విచారణ జరిపించాలని, 100 కోట్లకు పైగా జరిగిన భారీ కుంభకోణంలో అధికారుల పాత్ర పై ఏసిబి విచారణ జరిపించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు. గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన పోలింగ్ బూత్ అధ్యక్షుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేటీపీఎస్ పాత ప్లాంట్ లో తుక్కు కోసం టెండర్ దక్కించుకున్న ముంబైకి చెందిన హెచ్ఆర్ సంస్థ నిభందనలకు విరుద్ధంగా ప్లాంట్ తొలగింపు పనుల్లో 100కోట్లకు పైగా భారీ కుంభకోణానికి పాల్పడిందని ఆరోపించారు. టెండర్ నిబంధన ప్రకారం ప్లాంట్ లో ఉన్న స్థలంలోనే తవ్వకాలు జరిపి తుక్కును తరలించాల్సి ఉండగా ఇష్టారీతిన సామగ్రిని తరలించిందని భూమి లోపలి పరికరాలు ముట్టుకోకూడదు అనే నిబంధన ఉన్నపటికీ ప్లాంట్ నుండి సుమారు 8 కిలోమీటర్ల మేర పైపులైన్లను తొలగించారని,భూగర్భంలో ఎర్తింగ్ కోసం పరిచిన కాపర్, అల్యూమినియం, కేబుల్ కూడా మాయం చేసి కోట్ల రూపాయలు దక్కించుకున్నారని ధ్వజమెత్తారు. తరలింపు సమయంలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా...డిపార్ట్మెంట్ సెక్యూరిటీని కాదని ప్రైవేట్ సెక్యూరిటీని ఏర్పాటు చేసుకొని తరలింపు జరపడంపై పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. ప్రభుత్వం తూతూ మంత్రంగా తుక్కు రవాణా బంద్ చేసి చేతులు దులుపుకోవడం కాకుండా సమగ్ర విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో వంగా రవిశంకర్, హరిక్రిష్ణ, సమీర్, తనుష్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ భజన మండలి సభ్యుడు లచ్చయ్యకు ఘన సన్మానం

**-కేశవపట్నం లో జరిగిన జిల్లా స్థాయి భజన పోటీలలో**
**-బెస్ట్ సింగర్ అవార్డు సాధించిన చీకట్ల లచ్చయ్య**



**చొప్పదండి/ కరీంనగర్, ఏప్రిల్ 04 (అక్షరం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా కేశవ పట్నం లో శుక్రవారం రోజున జరిగిన నందన్ స్మారక భజన పోటీలలో 32 భజన మండలి సభ్యులు పాల్గొన్నారు. ఇందులో చొప్పదండి శ్రీ హనుమాన్ భజన మండలి తరఫున సభ్యులు పాల్గొని మొదటి బహుమతి రూపాయలు 10116, బెస్ట్ సింగర్ గా చీకట్ల లచ్చయ్యను ఎంపిక చేసి వారికి 1116 రూపాయలు పారితోషికాన్ని అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత మాట్లాడుతూ ఈ సన్మానం మొదటగా మా గురువు పిట్టల నారాయణకు అంకితం చేస్తూ నా పాటకి ఈ రోజు కోరాస్ ఇచ్చిన హనుమాన్ భజన మండలి సభ్యులు డోలక్ రాజు వాద్యం, పిట్టల రఘు,పూదరి రాములు, చిలుకూరిలక్ష్మిరాజాం, బత్తులరవి , మొలుమూరి రమేష్ లకు అభినందనలు తెలిపారు. ఇట్టి బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించి తనకు సన్మానం చేసిన విశ్వ హిందూ పరిషత్ అధ్యక్షులు పడకంటి కృష్ణ, కార్యవర్గ సభ్యులు మొలుమురి రమేష్, కటకం మహేష్, సిరిపురం శ్రీనివాస్, దండే లింగయ్య, వడ్లురి సుధాకర్ , దండే సత్యానంద్, రాజు, అనుమండ్ల సుధాకర్, భజరంగ్ దల్ అధ్యక్షుడు అనుష్ లకు ధన్యవాదాలు తెలిపినారు.

# గుత్తి కోయల గ్రామాలను సందర్శించిన కలెక్టర్





**- గుత్తి కోయ గ్రామాల ప్రజలను తాగునిటీ సమస్యను అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్....**

**భద్రాద్రి జిల్లా /చుంచుపల్లి /ఏప్రిల్.04/ అక్షరం న్యూస్:** చుంచుపల్లి మండలంలోని పెనగడప గ్రామపంచాయతీ పరిధిలోగల జగ్గారం, మర్రిగూడెం, పాలవాగు, గడ్డి గుప్ప గ్గుత్తి కోయ గ్రామాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ప్రియాంక అల త్రాగునీటి సమస్యల పరిష్కారణకై అవసరమే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. జగ్గారం గుత్తి కోయ గ్రామం నందు స్థానిక జగ్గారం పాలవాగు, మర్రిగూడెం, గడ్డి కుప్ప గ్రామాల ప్రజలను త్రాగు సమస్య త్రాగునీరు ఏ విధంగా సేవిస్తున్నారు, తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. తర్వాత వారికి అందుతున్నా ఆధార్ కార్డులు, ఓటర్,కార్డులు, రేషన్ కార్డులు మరియు వారి యొక్క పిల్లల విద్య, వైద్యం మరియు గర్భిణీ స్త్రీల ప్రసవం అందుతున్న సౌకర్యాలను గురించి ప్రజలను అడగగా, తమ పిల్లలు స్థానిక పెనగడప ప్రిన్సెస్ స్కూల్ నందు చదువుతున్నారని, వైద్యం కోసం పెనగడప లోని పీహెచ్సీ ని వెళ్తామని, గర్భిణీ స్త్రీలు కాన్పు కోసం రామవరంలోని మాతా శిశు కేంద్రం హాస్పటల్ కు వెళ్తామని తెలియజేశారు. గిరిజనులు మాకు పోడుగు చేసుకోవటానికి ఉన్నటువంటి భూముల్లో వరి, పత్తి సాగు చేస్తున్నామని, చలమల ద్వారా త్రాగునీటి సేవిస్తున్నామని ,మాకు బోర్లు ఏర్పాటు చేసిన యెడల త్రాగునీటికి ఇబ్బంది ఉండదని కలెక్టర్ ను కోరడంతో సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ త్రాగునీటి సమస్య పరిష్కారణకై అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాచందన డిఆర్డిఓ,ఈ ఈ మిషన్ భగీరథ తిరుమలేష్, డి.ఈఈ మిషన్ భగీరథ శివయ్య, ఏఈ ఆర్.డబ్ల్యూ. ఎస్ పి.వసంత, తహసిల్దార్ పానం కృష్ణ, ఎంపీడీవో వీడివి అశోక్ కుమార్, ఎంపీవో గుంటి సత్యనారాయణ, డిఆర్డిఏ పెన్షన్ విభాగం డిపిఎం, ఏ.పి. ఓ రఘుపతి, పంచాయతీ కార్యదర్శి డి హనుమంతు, ఈజిఎస్ ఈసీ, టీఏ లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎం లు ఆశాలు, ఫారెస్ట్ విభాగం అధికారులు, ఎల్.కెపి సీసీలు సిబ్బంది, అన్ని రకముల విభాగాలకు సంబంధించిన అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఆబ్కారీ సీఐ, ఎస్ఐ..





**ఖమ్మం/ వైరా ఏప్రిల్ 4 (అక్షరంన్యూస్):**
వైరా శాంతినగర్ బజాజ్ షోరూం ఎదురుగా బైకుపై ప్రయాణిస్తున్న వ్యక్తిని ఢీకొట్టిన టాటా ఏసీ వాహనం. ఈ ప్రమాదంలో బైక్ పై వెళుతున్న వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి.
ఈ నేపథ్యంలో అటుగా వెళుతున్న అబ్కారీ సీఐ మమత, ఎస్సై సాయిరాం తమ వాహనంలో తీవ్ర గాయాలైన వ్యక్తిని ఆసుపత్రికి తరలించారు.
మానవత్వం చాటుకొని ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా వారికి పలువురు అభినందనలు తెలిపారు.

# బీజేఎంసీలో విద్యుత్ అంతరాయంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 04/ అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ప్రజలు విద్యుత్ అంతరాయం వల్ల ఇబ్బందులు పడుతున్నారని, విద్యుత్ అంతరాయానికి చర్యలు తీసుకోవాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగొప్పుల హరీష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాంప్రసాద్, సామాజిక కార్యకర్త రాజశేఖర్ లు విద్యుత్ సూపరిండెంట్ ఇంజనీర్ గోపాల్ను కోరారు. ఈ మేరకు విద్యుత్ సమస్యతో ఎదురవుతున్న ఇబ్బందులను ఆయనకు వివరించారు. అనంతరం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా విద్యార్థులు పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నారని, విద్యుత్ అంతరాయం వల్ల చీకట్లో చదువలేకపోతున్నారన్నారు. ప్రజలు రాత్రి సమయంలో విద్యుత్ కోతల కారణంగా చీకట్లో అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. ఈ మేరకు స్పందించిన అధికారి తక్షణమే స్థానిక ఏఈకి ఫోన్ చేసి సమస్య గురించి తెలుసుకొని వెంటనే పరిష్కరించాలని కోరారు. ప్రధానంగా కెపాసిటీ కారణంగా కొన్ని ట్రాన్స్ఫార్మర్లు మార్చి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. ఇదివరకే కొన్ని మార్చినట్లు వివరించారు. ఇకపై రాత్రి సమయాలలో విద్యార్థులకు, ప్రజలకు ఏ విధంగా అంతరాయం కలగకుండా చూస్తామని హామీ ఇచ్చారని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎం సి పి ఐ యూ నాయకుడు హరీష్ గౌడ్, రాంప్రసాద్ , రాజశేఖర్ , తదితరులు పాల్గొన్నారు.

# చెక్‌పోస్ట్‌ల వద్ద పటిష్ట చర్యలు చేపట్టి తనిఖీలు నిర్వహించాలి..

- బోర్డర్ చెక్ పోస్ట్ లోను తనిఖీ చేసిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్
- పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం / తల్లాడ ఏప్రిల్ 4 (అక్షరంన్యూస్):** చెక్‌పోస్ట్‌ల వద్ద పటిష్ట నిఘా చర్యలు చేపట్టి విస్తృత తణిఖీలు నిర్వహించాలని, నగదు, మద్యం రవాణాను నియంత్రించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టర్, పోలీసు కమీషనర్ సునీల్ దత్ తో కలిసి కల్లూరు మండలం పేరువంచ గ్రామం వద్ద ఏర్పాటు చేసిన ఇంటర్ స్టేట్ (తెలంగాణ-ఏపీ సరిహద్దు) చెక్‌పోస్ట్ ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీసు సిబ్బంది విధులు నిర్వహణ, ఎన్ని వాహనాలు తనిఖీ చేసింది అడిగి తెలుసుకున్నారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని ఆయన తెలిపారు. నగదు, మద్యం రవాణా నియంత్రించాలన్నారు. సిసి కెమెరా ల ఏర్పాటు చేయాలన్నారు. వాహనాల తనిఖీ సంబంధించి రిజిస్టర్‌ను నిర్వహించాలన్నారు. చెక్ పోస్ట్ లో వీడియోగ్రఫీ కి చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అప్రమత్తంగా వుంటూ, 24 గంటల పటిష్ట నిఘా పెట్టాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, శిక్షణా ఐపీఎస్ పి. మౌనిక, అదనపు డిసిపి ప్రసాద్ రావు, ఏసీపీ రఘు, కల్లూరు మండల తహశీల్దారు సాంబశివుడు, ఎంపిడివో చంద్రశేఖర్ అధికారులు, తదితరులు ఉన్నారు.







# విద్యా కాషాయికరణను వ్యతిరేకిద్దాం..

- శాస్త్రీయ విద్య విధానంకై ఉద్యమిద్దాం
- మతోన్మాద శక్తులపై సమరశీల స్వాతంత్ర పోరాట స్ఫూర్తితో ఉద్యమించండి
- కొత్తగూడెం జిల్లా కేంద్రంగా జేఎన్టియు యూనివర్సిటీని ఏర్పాటు చేయాలి
- నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి ఏఐఎస్ఎఫ్ జిల్లా సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి : రామకృష్ణ




**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఏప్రిల్.04/ అక్షరం న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహంతో బిజెపి అనుబంధ ఆర్ఎస్ఎస్ మతోన్మాద శక్తులపై ఆనాటి స్వాతంత్ర పోరాట స్ఫూర్తితో విద్యార్థులు పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటికాల రామకృష్ణ పిలుపునిచ్చారు. శేషగిరి భవన్లో ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి సమావేశం జిల్లా అధ్యక్షులు జర్పుల ఉపేందర్ అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రామకృష్ణ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి విద్యను కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పాలని చూస్తుందని , ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను నిర్వీర్యం చేసేందుకు విదేశీ విశ్వవిద్యాలయాలకు అనుమతి ఇచ్చిందని, స్వదేశంలో కూడా ఆదాని ,అంబానీ, టాటా లాంటి కార్పొరేట్ సంస్థలకు విశ్వవిద్యాలయాలు పెట్టుకునేందుకు వెసులుబాటు కల్పించిందన్నారు. ఈ విధానాలు ప్రభుత్వ విద్య వ్యవస్థను ధ్వంసం చేయడానికి తీసుకుంటున్న చర్యలని విమర్శించారు. విద్యను కాషాయీకరణ వైపు తీసుకువెళుతూ శాస్త్రీయమైన ఆలోచనలను. శాస్త్రీయ విద్యను దూరం చేసేందుకు మత భావాల గల పాఠ్యాంశాలను జాతీయ నూతన విద్యా విధానం పేరుతోను తీసుకొస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న విద్యా వ్యతిరేక సంస్కరణను విధానాలకు వ్యతిరేకంగా చైతన్యం గల ఏఐ.ఎస్. ఎఫ్ నాయకత్వంలో విద్యార్థులు ఉద్యమించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. నేడు దేశంలో నూతన విద్యావిధానం పేరుతో యూనివర్శిటీల స్వయం ప్రతిపత్తి దెబ్బ తీసే ప్రయత్నం చేస్తున్నారని, యూనివర్శిటిలను మూడు ,నాలుగు రకాలుగా విభజన చేసి విద్యను మరింత కార్పోరేటీకరణ, ప్రైవేటీకరణ, కమర్షియలైజ్, కాషాయికరణ చేస్తుందఅని అన్నారు. ఈ విధానాలు ప్రభుత్వం విద్య వ్యవస్థను ధ్వంసం చేయడానికి తీసుకుంటున్న చర్యలని విమర్శించారు. కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో ఆరెస్సెస్ ఎజెండా అమలుకు బిజెపి ప్రయత్నం చేస్తుందని, ఆరెస్సెస్ నేపథ్యం ఉన్నవారినే యూనివర్శిటీలలో నియమాకాలు చేస్తుందని అన్నారు. కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి కనీసం10 శాతం బడ్జెట్ కేటాయింపులు చేయకుండా, జిడిపిలో 6 శాతం నిధులు కేటాయించకుండా ఎలా నూతన విద్యావిధానం అమలు చేస్తారని ఆయన ప్రశ్నించారు. నూతన విద్యావిధానం ,విశ్వవిద్యాలయాల ఫండ్ కట్స్, ఫెలోషిప్స్ ఇవ్వకపోవడం,ఖాళీలు భర్తీ చేయకుండా ఉండడం, యూనివర్శిటీలలో ప్రజాస్వామ్య వాతావరణం లేకుండా చేయడంపై ఉద్యమించాలని అన్నారు కేఎస్ఎమ్ కళాశాలను అప్డేట్ చేసి జెఎన్టియు యూనివర్సిటీగా ఏర్పాటు చేయాలన్నారు. టెక్నికల్ కోర్సులు పెంచి జిల్లా పరిధిలోని విద్యార్థులకు అవకాశాలు కల్పించాలని కోరారు. కాకతీయ యూనివర్సిటీ అనుబంధంగా ఉన్న కేఎస్ఎమ్ కళాశాలను జేఎన్టియు యూనివర్సిటీగా ఏర్పాటు చేయడం వలన ఈ జిల్లాలో ఉన్నటువంటి గిరిజన విద్యార్థులకు మరింత విద్య అవకాశాలు ఉంటాయన్నారు. జేఎన్టీయూ కళాశాలకు ఏర్పాటుకు కావాల్సిన వసతులు అన్నీ కూడా ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జెఎన్టియు యూనివర్సిటీ ఏర్పాటుకు దృష్టి సారించాలని ఆయన కోరారు .ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. కే. పహీం, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హరీష్, ఆఫీస్ బేరర్స్ అజిత్, వంశీ, షాహిద్, పవన్ సాయి, జిల్లా నాయకులు రణధీర్, రాజు, శిరీష, సింధు, అను, నవ్య తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ అధికారులు,సహాయ పోలింగ్ అధికారులకు శిక్షణ

- సహాయ రిటర్నింగ్ అధికారి వి.హనుమా నాయక్.




**రామగిరి/పెద్దపల్లి/ఏప్రిల్ 4/అక్షరం న్యూస్:** పోలింగ్ రోజు పాటించాల్సిన నిబంధనలపై పోలింగ్ అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని పెద్దపల్లి పార్లమెంటరీ నియోజకవర్గం మంథని శాసనసభ సెగ్మెంట్ సహాయ రిటర్నింగ్ అధికారి వి. హనుమా నాయక్ అన్నారు. గురువారం రామగిరి లోని జే.ఎన్.టి.యు. కళాశాల యందు మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో గల పోలింగ్,సహాయ పోలింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో సహాయ రిటర్నింగ్ అధికారి వి. హనుమా నాయక్ మాట్లాడుతూ,మే13న జరిగే పోలింగ్ ను విజయవంతం చేసేందుకు పోలింగ్ అధికారులు ఎన్నికల కమీషన్ నిబంధనలు, మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గతంలో అనేక మార్లు పోలింగ్ విధులు నిర్వహించి నప్పటికీ ప్రతి ఎన్నిక ప్రత్యేకంగా ఉంటుందని, కొత్త నిబంధనలు వస్తుంటాయని,అధికారులు ఎవరూ నిర్లక్ష్యం వహించకుండా పోలింగ్ నిర్వహణ పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పోలింగ్ అధికారులు ఉదయం మాక్ పోలింగ్ నిర్వహించాలని,మాక్ పోలింగ్ ముగిసిన తర్వాత వివిప్యాట్ లో స్లిప్పులను తొలగించాలని,సి.ఆర్.సి తప్పినిసరిగ్గా చేయాలని,పోలింగ్ ముగిసిన తర్వాత కంట్రోల్ యూనిట్లో తప్పనిసరిగా క్లోజ్ బటన్ నొక్కాలని తెలిపారు.పోలింగ్ రోజు ప్రతి రెండు గంటలకు పోలింగ్ కేంద్రంలో నమోదవుతున్న పోలింగ్ శాతం వివరాలను సెక్టార్ అధికారులకు అందజేయాలని,పోలింగ్ ముగిసే సమయంలో సంబంధిత నిబంధనలను పాటిస్తూ అవసరమైన రిపోర్టులు అందజేయాలని పేర్కొన్నారు.పోలింగ్ సమయంలో ఇబ్బందులు ఎదురైతే వెంటనే సెక్టార్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. పోలింగ్ కేంద్రానికి వచ్చిన ఓటర్ గుర్తింపు కార్డు పరిశీలించి,ఓటరు జాబితాలో ఉన్న అతని వివరాలు చూసుకుని,రిజిస్టర్ లో పేరు నమోదు చేయాలన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో తహశీల్దార్లు ఎం.డి. ఆరీఫోద్దిన్,ఎ. నాగరాజు,బి.రాంచందర్,డి. రాజయ్య, మాస్టర్ ట్రైనర్లు,పోలింగ్,సహాయ పోలింగ్ అధికారులు, సంబంధిత అధికారులు,ఎలక్షన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ బెస్టీస్... షిల్లాంగ్లో కలుస్తున్నారు..





**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఏప్రిల్ 4/అక్షరం న్యూస్:** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 'స్కూల్బెస్టీస్'గా పాపులర్ అయిన గోదావరిఖనికి చెందిన పూర్వ విద్యార్థుల మిత్రబృందం ఈ వేసవిలో ఈశాన్య రాష్ట్రమైన మేఘాలయలోని షిల్లాంగ్లో రీ యూనియన్ అవుతున్నారు. సుమారు 50 ఏళ్ల క్రితం గోదావరిఖని లోని 'సేక్రెడ్ హార్ట్ స్కూల్' ఒకటవ తరగతి నుంచి ఏడవ తరగతి దాకా చదువుకున్న విద్యార్థులు 'స్కూల్ బెస్టీస్'గా వాట్సాప్ గ్రూప్ అయ్యారు.అప్పటి నుంచి అనేక కార్యక్రమాలు చేపడుతూ ప్రతీ ఏడాది ఒకచోటకు సరదాగా టూర్లు వేస్తున్నారు. అందులో భాగంగా ఇప్పటికే గోవా, దిండి వంటి పర్యాటక ప్రాంతాల్లో కలుసుకున్న మిత్రబృందం ఈ ఏడాది మే 20 నుంచి 24 దాకా షిల్లాంగ్, చిరపుంజిలను సందర్శించి సందడి చేసేందుకు సిద్ధం అవుతున్నారు. ఈ గ్రూపులో 50 మంది దాకా ఉంటే వారిలో ఈసారి 30 మంది (14 మంది అమ్మాయిలు,16 మంది అబ్బాయిలు) షిల్లాంగ్ టూర్కు వెళ్తున్నట్టు కార్యక్రమ నిర్వాహకులైన వనం శ్రీనివాస్,వసుంధర,పద్మజ, విజయ,కోటేశ్వరరావులు తెలిపారు.ఈ బృందంలోని సభ్యులు కొందరు గోదావరిఖనిలో వివిధ వృత్తుల్లో, ఉద్యోగాల్లో కొనసాగుతూంటే,మిగతావారు మహారాష్ట్ర,ఛత్తీస్ ఘడ్,హైదరాబాద్,కరీంనగర్, ఖమ్మం తదితర ప్రాంతాల్లో ఉన్నారు.వీరంతా మే 20న హైదరాబాద్ రాజీవ్ గాంధీ విమానాశ్రయం నుంచి ఇండిగో విమానంలో అసోమ్లోని గువాహటి విమానాశ్రయానికి చేరుకుని,అక్కడి నుంచి రోడ్డు మార్గంలో మేఘాలయ రాజధాని షిల్లాంగ్ కు వెళ్తారు. 53 ఏళ్ల వయసులో వీరు చేస్తున్న ప్రయత్నం జిల్లాలోని ఎంతోమంది పూర్వవిద్యార్థులకు స్ఫూర్తినిస్తోంది.

## ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ మాజీ మంత్రి కేటీఆర్



**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/ఏప్రిల్ 4(అక్షరం న్యూస్):** గంభీరావుపేట మండల కేంద్రంలోని ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లిం సోదరులకు ప్రతి ఏటా నిర్వహించే విధంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన సిరిసిల్ల శాసనసభ్యులు మాజీ మంత్రి కేటీఆర్ ఇస్తారు విందుకు మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్రావు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య మండల నాయకులు పాల్గొన్నారు నమాజ్ తర్వాత మైనార్టీ మత పెద్దలకు చిన్నారులకు పండ్లు తినిపించారు సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ పది సంవత్సరాల పాలనలో మైనార్టీ రెసిడెన్షియల్ గురుకులాలు కట్టించిన ఘనత కెసిఆర్ అని ప్రతి ఏటా రంజాన్ కు కెసిఆర్ కిట్టు దుస్తులను అందించి మైనార్టీలకు పెద్దపీట వేసిన ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు అల్లా దయవల్ల ప్రజలంతా బాగుండాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి కొమ్మిశెట్టి విజయ లక్ష్మణ్ సెస్ డైరెక్టర్ నారాయణరావు మజీద్ కమిటీ సభ్యులు అలీ జడ్పీ కో ఆప్షన్ హైమద్. వహీద్ బిఆర్ఎస్ మండల నాయకులు ముస్లిం మత పెద్దలు ముస్లిం సోదరులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గిరి సేవా సమితి ఆధ్వర్యంలో సీతమ్మ తల్లికి సారె

- శ్రీరాముని పై ఉన్న భక్తితో బియ్యపు గింజ పై శ్రీరామ నామాన్ని రాసి కోటి గోటి తలంబ్రాలను సమర్పించిన భక్తులు .



**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ ఏప్రిల్ 4 /అక్షరం న్యూస్ :** ఆంధ్ర తెలంగాణ కు చెందిన శ్రీ గిరి సేవా సమితి మహిళలు భక్తిశ్రద్ధలతో శ్రీరామ నామం జపిస్తూ గత శ్రావణమాసం నుంచి ఒక క్వింటా గోటి కోటి తలంబ్రాలను తయారు చేసి భద్రాచల శ్రీరామచంద్రుడికి సమర్పించారు. ఈరోజు భద్రాచలం వచ్చిన 150 మంది మహిళ భక్తులు స్వామివారికి ఐదు క్వింటాళ్ల బియ్యం, ఒక క్వింట కోటి గోటి తలంబ్రాలు, సీతారాముల కళ్యాణనికి ఒక కేజీ ముత్యాలు, సీతారాములకు పట్టు వస్త్రాలు, సీతమ్మ తల్లికి సారె సమర్పించారు. గత ఐదు సంవత్సరాల నుంచి ఆంధ్ర తెలంగాణలో గల 15 వేల మంది భక్తులు గోటితో వలసిన కోటి తలంబ్రాలను తయారుచేసి భద్రాచలంలో జరిగే సీతారాముల కల్యాణానికి అందిస్తున్నట్లు తెలిపారు.

## పంటపొలాలు ఎండిపోవడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యమే...

- మండల కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ ఛైర్మన్ ముస్త్యాల శ్రీనివాస్



**రామగిరి/పెద్దపల్లి/ఏప్రిల్ 4/అక్షరం న్యూస్:** ఈ సీజన్లో పంట పొలాలు ఎండిపోవడానికి ప్రధాన కారణం అప్పటి బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం నిర్లక్ష్యమే నని మండల ప్రచార కమిటీ ఛైర్మెన్ ముస్త్యాల శ్రీనివాస్ అన్నారు.గురువారం ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధు లు నీళ్లు లేక పంటలు ఎండుతున్నాయని మాట్లాడడం హస్యస్పదంగా ఉందని,గత ప్రబుత్వ వైఫల్యాల వల్ల కరువు వచ్చిందని ఆయన విమర్శించారు.గత వర్షాకాల సిజన్ జూలై,ఆగష్టు నెలలో వర్షాలు లేక కుంటలు,చెరువులు బావులలో నీరులేక భూగర్భ జలాలు అడుగంటిపోయయాని, అది ప్రకృతి వైఫల్యం అని,అది అర్థం చేసుకోకుండా కేవలం కాంగ్రెస్ పార్టీనీ విమర్శించేందుకు పొలాలు ఎండుతున్నాయని చెప్పడం సరికాదన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఓటమి జీర్ణించుకోలెని బీఆర్ఎస్ నాయకులకు ప్రజలు తిరస్కరించిన బుద్ధి రావడం లేదన్నారు.మీ హయాంలో మీరు అనాడు పొలాలకు సాగునీరు అందించాలని అలోచన చేసి ఉంటే, ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు.మంథని నియోజకవర్గం లో కాళేశ్వరం,మెడిగడ్డ,సుందిళ్ల బ్యారేజ్ లు ఉన్నప్పటికీ ఒక్క ఎకరం పొలానికి నీరు ఇవ్వకుండా కేసీఆర్ ఎందుకు నిర్ణయం తీసుకున్నారనీ ,అప్పుడు అడిగే మొఖం మీకు లేదా అన్నారు. సాగునీటిని ఇతర ప్రాంతాలకు తరలిస్తుంటే చూస్తూ మౌన%శీ%గా ఉన్నారని,నోరు విప్పలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కట్టించిన సాగునీటి ప్రాజెక్టులు ఏళ్ళ తరబడి నీరు అందిస్తుంటే బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు అనతి కాలంలోనే పిల్లర్లు కుంగిపోయి నీరు లేకుండా ఖాళీగా దర్శనం ఇస్తుందనీ, అర్థం లేని ఆరోపణలు మానుకోవాలని డిమాండ్ చేశారు.మంత్రి శ్రీధర్ బాబు అధ్వర్యంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుంటమన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన...

## జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పరికిపల్లి శ్రీనివాస్



**ఖమ్మం/ వైరా ఏప్రిల్ 4 (అక్షరంన్యూస్):** కొనిజర్ల మండల కేంద్రంలో పొంగులేటి ప్రసాద్ రెడ్డి పర్యటన, భాగంగా పెద్ద గోపతి గ్రామపంచాయతీలు అనంతరం గ్రామానికి చెందిన తప్పేట నాగరత్నం కుమారుడు తప్పెట కళ్యాణ్ సంధ్య వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన ,కొనిజర్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ పెద్ద మునగాల సర్పంచ్ పరికపల్లి శీను మరియు కొణిజర్ల మండల, పెద్దగోపతి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొడ్డబాబు, మరియు కొనిజర్ల మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఊటుకూరు రంజిత్, మత్స శాఖా డైరెక్టర్ దుంపల కిషోర్, తప్పేట యాకోబు ,వధూవరుల్ని ఆశీర్వదించారు.

## గడ్డం వంశీ కృష్ణను భారీ మెజారిటీతో గెలిపిస్తం.

- శ్రీధర్ బాబు సారథ్యంలో ఆయన గెలుపు నల్లేరుపై నడకే.
- ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్.



**రామగిరి/పెద్దపల్లి/ఏప్రిల్ 4/అక్షరం న్యూస్:** రానున్న పార్లమెంట్ ఎన్నికలల్లో పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించడానికి కృషి చేస్తామని రామగిరి ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్యగౌడ్ పేర్కొన్నారు. గురువారం రామగిరిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆధ్యరంలో ఆయన అండదండలతో, స్థానిక ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సహాయ సహకారాలతో వంశీకృష్ణ గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు.గతంలో దివంగత నేత,పితృసమానులు,ఉమ్మడి రాష్ట్ర శాసన సభాపతి శ్రీపాదరావు ఆధ్యర్యంలో కాకా వెంకటస్వామి ని గెలిపించుకున్నామని, శ్రీపాదరావు హయాంలో వెంకటస్వామి పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో అనేక సేవలు చేశారని గుర్తు చేశారు.మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల ప్రకారం ఆయన నేతృత్వంలో పెద్దపెల్లి ఎంపీగా గడ్డం వంశీకృష్ణని గెలిపించి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు.

## రంజాన్ పండుగ సందర్భంగా కిట్ల్ పంపిణి



**హన్మకొండ జిల్లా /కాజిపేట్ డివిజన్ /అక్షరం న్యూస్ :** కాజిపేట 63 వ డివిజన్ లో టిపిసిసి సోషల్ మీడియా కార్యదర్శి మొహమ్మద్ ముస్తాక్ నేహాళ్ ఆధ్వర్యంలో నిరుపేద ముస్లింలకు రంజాన్ కిట్స్ పంపిణి కార్యక్రమన్ని నిర్వహించడం జరిగింది.పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా కాజిపేట 63 వ డివిజన్ లో టిపిసిసి సోషల్ మీడియా కార్యదర్శి మొహమ్మద్ ముస్తాక్ నేహాళ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి స్థానిక కార్పో రేటర్ సయ్యద్ విజయశ్రీ హాజరై రంజాన్ గిఫ్ట్ ప్యాకేట్స్ ను పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో సోషల్ మీడియా జిల్లా కో-ఆర్డినేటర్ కేతిడి దీపక్ రెడ్డి, టిపిసిసి మాజీ కార్యదర్శి సయ్యద్న రజాలి, డివిజన్ అద్యక్షుడు పోగుల సంతోష్, సిరబోయిన సతీష్, తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరును ఆశీర్వదించిన స్పీకర్ ప్రసాద్



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 04/ అక్షరం న్యూస్ :** పలు వివాహ కార్యక్రమాలలో నూతన వధూవరులను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, శంషాబాద్ మండల అధ్యక్షులు గడ్డం శేకర్ యాదవ్, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొని ఆశీర్వదించారు.

## కబ్జాలకు పాల్పడితే చర్యలే : తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 04/ అక్షరం న్యూస్ :** గండిపేట మండలం పరిధిలో అక్రమంగా కబ్జాలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని మండల తహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మణికొండ సర్వేనెంబర్ 199 స్మశాన వాటిక స్థలాన్ని కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జాకు ప్రయత్నించి స్మశానవాటిక లోపలికి వెళ్లకుండా అడ్డుగా రేకులతో ప్రహరీని నిర్మించారు. ఈ విషయంపై స్థానికులు, దళిత సంఘాల నేతలు, గండిపేట మండల ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు స్పందించిన ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి రెవెన్యూ సిబ్బందితో కలిసి అక్రమంగా ఏర్పాటు చేసిన రేకుల ప్రహరీని తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరొమారు స్మశాన వాటిక స్థలానికి కబ్జా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలు మీరి చేపట్టే నిర్మాణాలను చేపడితే ఎంతటి వారైనా ఉపేక్షించమని తెలిపారు.

## జీవనజ్యోతి సురక్ష బీమా చెక్కులు పంపిణీ చేసిన తల్లాడ ఎస్బిఐ మేనేజర్ షేక్ ఇబ్రహీం ..






**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 4 (అక్షరంన్యూస్):** ఎస్బిఐ( స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) ఖాతాదారులు ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని తల్లాడ మండల బ్యాంకు మేనేజర్ ఇబ్రహీం తెలిపారు. స్థానిక బ్యాంక్ ఆవరణలో ఆయన మాట్లాడుతూ బ్యాంక్ ఇన్సూరెన్స్ ఎస్బిఐ జేజే వై మరియు పిఎంవై ద్వారా వార్షిక ప్రీమియం కేవలం 20 రూపాయలకే ప్రమాద బీమా లభిస్తుంది ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన ద్వారా వార్షిక ప్రీమియం కేవలం 436 రూపాయలతో రెండు లక్షల రూపాయల జీవిత బీమా లభిస్తుందని దీనికి ఉదాహరణగా తల్లాడ మండలం నారాయణపురం గ్రామానికి చెందిన తమ్మిశెట్టి తులసమ్మ 436 వార్షిక ప్రీమియం చెల్లిస్తూ ఉండేది నామినీలుగా ఇద్దరు కుమారుల పేర్లు రాపించడం జరిగింది. ఇటీవల రోడ్డు ప్రమాదంలో తమ్మిశెట్టి తులసమ్మ చనిపోవడంతో ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ద్వారా తన ఇద్దరు కుమారులకు ఇద్దరికీ కలిపి చరో రెండు లక్షల రూపాయలు బీమా లభించింది వారికి బ్యాంకులో చెక్కులు ఇవ్వటం జరిగింది. ఇలా ప్రమాద బీమా చెల్లించడం ద్వారా ప్రయోజనాలు కలుగుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది ఖాతాదారులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు, వయోవృద్ధులు ఓటు హక్కును వినియోగించుకోవాలి

**- ఓటు మనకు భారం కాదు బాధ్యత అనే నినాదంతో ర్యాలీ ని జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ : ప్రియాంక అల**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఏప్రిల్.04/ అక్షరం న్యూస్:** దివ్యాంగులు వయోవృద్ధులు ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారిణి డాక్టర్ ప్రియాంక అలా అన్నారు. గురువారం ఓటర్ అవేర్నెస్ ప్రోగ్రాంలో భాగంగా దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్స్ మరియు సెక్స్ వర్కర్లకు ఓటు హక్కు అవగాహనకు ఓటు మనకు భారం కాదు బాధ్యత అనే నినాదంతో ర్యాలీ ని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంహహించారు. బస్టాండ్ సెంటర్ వరకు సాగిన ఈ కార్యక్రమంలో వృద్ధులు, దివ్యాంగులు, అంగన్వాడీ టీచర్లు అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులు, 80 ఏళ్ల వయసు పైబడిన వృద్ధులు, పోలింగ్ స్టేషన్ వరకు వెళ్లలేని దివ్యాంగుల కోసం ఎన్నికల కమిషన్ ఇంటి నుండే ఓటు హక్కు వినియోగించుకునే వీలు కల్పించిందని , అందుకు అర్హత ఉన్న వారంతా '12 డి' ఫారం నింపాలని వివరించారు. ఇందుకు ప్రభుత్వ అధికారులు, బిఎల్వోలు సహకరిస్తారని పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న ఓటర్లు తప్పక ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. దివ్యాంగులు, వయోవృద్ధులు తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకుని తద్వారా మిగతా ఓటర్లకు ఆదర్శంగా నిలవాలని కోరారు. ప్రభుత్వం కల్పించిన ఓటు హక్కును బాధ్యతగా స్వీకరించాలని సూచించారు. ప్రతి పోలింగ్ సెంటర్ వద్ద వయోవృద్ధులు, వికలాంగుల కోసం తాము అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, ఎటువంటి అసౌకర్యం లేకుండా ఓటు హక్కు వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేసిన మహిళా సంక్షేమ అధికారి వేల్పుల విజేతను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ విద్యాచందన, వేల్పుల విజేత, టీవీపీఎస్, జి.సతీష్, ఎం ప్రవీణ్, ఖాదర్ భాబా, నగేష్, చాంద్ పాషా, రాజయ్య, కాసిం, ఐసిడిఎస్ అంగన్వాడీ టీచర్లు సూపర్వైజర్లు, రిటైర్డ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

**వరంగల్- ఖమ్మం-నల్గొండ శాసనమండలి ఎన్నికల తుది ఓటర్ జాబితాను విడుదల చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల**

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వరంగల్- ఖమ్మం-నల్లగొండ శాసనమండలికి జరగనున్న పట్టభద్రుల ఎన్నికలకు తుది ఓటర్ జాబితాను జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల విడుదల చేశారు. జిల్లాలో మొత్తం 39,897 ఓటు హక్కు నమోదు చేసుకున్నారు అని తెలిపారు. పురుషులు 22,485, స్త్రీలు 17,412 గా ఉన్నారని కలెక్టర్ వివరించారు. జిల్లాలో 29 ప్రదేశాలలో 55 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్సీ నోటిఫికేషన్ ప్రకటించి నామినేషన్ తేదీ వరకు అర్హులైన గ్రాడ్యుయేట్స్ ఓటర్ నమోదుకు అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు.

# త్రాగునీటి ఎద్దడి లేకుండా జిల్లాలో పటిష్టమైన ఏర్పాట్లు చేయాలి

**- జిల్లాలో త్రాగునీటి సమస్య పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు, ప్రణాళికలు భేష్**
**- వార్తా పత్రికల్లో వచ్చిన త్రాగునీటి ఎద్దడి కథనాలపై వివరణ అడిగిన ప్రత్యేక అధికారి : సురేంద్ర మోహన్**



**భద్రాద్రి జిల్లా /పాల్వంచ/ ఏప్రిల్.04/ అక్షరం న్యూస్:** జిల్లాలో త్రాగునీటి సమస్యల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు, ప్రణాళికలు బాగున్నాయని ప్రత్యేక అధికారి సురేంద్ర మోహన్ అధికారులను అభినందించారు. ఏదైనా సమస్య రావడానికి ముందే గుర్తించి వాటి నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గురువారం ఐ డిఓసి కార్యాలయం సమావేశ హాలులో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా, ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్, జిల్లా అధికారి కృష్ణ గౌడ్ లతో కలసి ప్రత్యేక అధికారి సురేంద్ర మోహన్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లాలో తాగునీటి వనరులు, లభ్యత, మరియు సరఫరా తదితర వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. వార్తా పత్రికల్లో వచ్చిన త్రాగునీటి ఎద్దడి కథనాలపై వివరణ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మారుమూల గుత్తి కోయ గ్రామాలకు త్రాగునీటి సరఫరాకు ఎటువంటి సౌకర్యాలు లేవని, చలమల ద్వారా నీరుని తాగుతున్నారని, ట్యాంకర్ల ద్వారా రవాణాకు ఇబ్బందులు ఉన్నాయని, అటవి శాఖ అధికారులు అనుమతిలిస్తే రహదారులు ఏర్పరచుకొని త్రాగునీరు అందిస్తామని అధికారులు తెలుపగా, ఆయన అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్ ను సమస్య పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న సమస్యాత్మక ప్రదేశాలను గుర్తించివాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కమిషనర్లను ఆదేశించారు. రెడ్ క్రాస్ సొసైటీ వాలంటీర్లు తమ పరిధిలోని త్రాగునీటి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు రావాల్సింన సమస్యలను ముందుగానే పరిష్కరించడానికి అవకాశం ఉందని రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు కాంతారావు కు సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి రాబోవు రెండు నెలల్లో త్రాగునీటి ఎద్దడి రాకుండా జిల్లాలో పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులు ఆయన ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా మాట్లాడుతూ జిల్లాలో త్రాగునీటి సమస్యకు తీసుకుంటున్న నివారణ చర్యలు, ముందస్తు ప్రణాళికలు గురించి వివరించారు. జిల్లాలో త్రాగునీటి సమస్యలపై నిరంతర పర్యవేక్షణ చేస్తూ తాగునీటికి సరఫరాకు అంతరాయం కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ విద్యాచందన, మిషన్ భగీరథ సిఈకే శ్రీనివాసరావు, ఎస్ ఈ సదాశివకుమార్, ఈఈ తిరుమలేష్, ఇరిగేషన్ ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, జడ్పీ సీఈవో ప్రసూన రాణి, భూగర్భ జల శాఖ అధికారి బాలు, డిపిఓ చంద్రమౌళి, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# పసి పిల్లలకు శ్వాసకోశ వ్యాధులను ప్రారంభదశలోనే గుర్తించాలి

**- 0-5 సంవత్సరాల పిల్లల మృతి పై వైద్యాధికారులతో సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ : డా.ప్రియాంక అల**



**భద్రాద్రి జిల్లా /పాల్వంచ /ఏప్రిల్.04/ అక్షరం న్యూస్:** 0 నుండి 5 సంవత్సరాల పసి పిల్లలకు శ్వాసకోశ వ్యాధులను ప్రారంభదశ లోనే గుర్తించి చికిత్స అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల సూచించారు. గురువారం జిల్లా ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ హాలులో 0-5 సంవత్సరాల పిల్లల మృతి పై వైద్యాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి వైద్యాధికారులకు పలు చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో 0-5సంవత్సరాల పిల్లలు 1000 మంది పిల్లలకు గాను 19 మంది పిల్లలు నిమోనియా, మరియు శ్వాసకోస సంబంధిత వ్యాధులు, 9 నెలలు నిండ కుండానే పుట్టడం, వంటి కారణాలతో మరణిస్తున్నారని, జిల్లాలోని వైద్యాధికారులు ఇటువంటి వ్యాదులను ప్రారంభదశలోనే గుర్తించి తగిన చికిత్స అందించాలన్నారు. వ్యాది తీవ్రతను గుర్తించి వెంటనే జిల్లా ప్రధాన ఆసుపత్రికి రిఫర్ చేయడం వలన పిల్లల మరణాలు తగ్గించ వచ్చునని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులను, ఆశాలకు శ్వాసకోస వ్యాదులను గుర్తించడానికి పూర్తి స్థాయి లో శిక్షణ ఇచ్చి ఆశాల నైపుణ్యాన్ని పెంచాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ జే.వి.ఎల్ శిరీష, డిప్యూటీ డిఎంహెచ్.ఓ కొత్తగూడెం డాక్టర్ సుకృత, సి.హెచ్.సి.సూపరింటెండెంట్ పాల్వంచ డాక్టర్ ముక్కంటేశ్వరరావు , వైద్యాధికారులు డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ పుష్పలత, డాక్టర్ సుమన్, డాక్టర్ బాలాజీ, డాక్టర్ వీరబాబు, డాక్టర్ కోరశ్రి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్‌లో బీజేపీకి భారీ మెజారిటీ ఖాయం





**-డాక్టర్ ప్రేమ్ రాజ్ యాదవ్, టి.అంజన్ కుమార్ గౌడ్**

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 04/ అక్షరం న్యూస్ :** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రజలు బీజేపీకే మద్దతు ఇస్తున్నారని డాక్టర్ ప్రేమ్ రాజ్ యాదవ్, టి.అంజన్ కుమార్ గౌడ్ లు అన్నారు. గురువారం బీజేపీ అసెంబ్లీ ఆధ్వర్యంలో చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతుగా 3 వ రోజు మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని మణికొండ శివపురి కాలనీ, శివాజీ నగర్ లో ఇంటింటికి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో బీజేపీకి విశేష స్పందన లభిస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మణికొండ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్, కో కన్వీనర్ మహా లింగం గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు బీరప్ప, బుక్క వేణుగోపాల్, వై శ్రీధర్, కొమురయ్య , బిక్షపతి యాదవ్, కౌన్సిలర్లు వందన, శ్వేత, కో ఆప్షన్ మెంబర్స్ సిద్ధప్ప, లక్ష్మీ, మణికొండ మాజీ వార్డు మెంబర్ రాజేష్, బీ.శివకుమార్, అనిత దేవి, సంగీత, సుజాత, సరస్వతి, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మన నాయకున్ని ఎన్నుకునే బాధ్యత మనపైనే ఉంటుంది : బీ.శరత్ చంద్ర



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 04/ అక్షరం న్యూస్ :**
మన నాయకున్ని ఎన్నుకునే బాధ్యత మనపైనే ఉంటుందని స్వీప్ నోడల్ ఆఫీసర్, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ బీ.శరత్‌చంద్ర అన్నారు. గురువారం ఎలక్షన్ - 2024 స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఐ ఓట్ ఫర్ షూర్ అనే థీమ్ తో నార్సింగి మున్సిపల్ కార్యాలయం నుంచి రిజిస్టర్ ఆఫీస్ రోడ్, ఓల్డ్ పోలీసుస్టేషన్ రోడ్, గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్ నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు శానిటేషన్ సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శరత్‌చంద్ర మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఓటు వేసి సరైన నాయకత్వాన్ని ఎన్నుకోవాలన్నారు. ర్యాలీ అనంతరం మున్సిపల్ కార్యాలయం ముందు అందరిచే ఓటర్లచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో నార్సింగి కమీషనర్ టి.ప్రవీణ్ కుమార్ రెడ్డి, మేనేజర్ నార్సింగి, డీఈఈ నార్సింగి, మెప్మా ఆర్పీలు, శానిటరీ జవాన్లు, స్వీపర్లు, పాల్గొన్నారు.



